RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:9 MONDAY ,MAY 11,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :9 సోమవారం, మే 11, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్

# బహిరంగ లేఖ




తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బహిరంగ లేఖలో 10 అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు ఆమోదం, మూసీ పునరుజ్జీవనానికి అనుమతులు, రీజినల్ రింగ్ రోడ్ దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. - మిగతా2లో

## మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...

# ఆ పెద్ద మనసుతో సహకరించండి




తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. - మిగతా2లో

# గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులిచ్చింది

తెలంగాణ పత్రిక ప్రతినిధి


తెలంగాణ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అందరినీ వెన్నుపోటు పొడిచిందని, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పుడు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో ప్రజలను వంచిస్తున్నారని రేవంత్ సర్కార్ పై నిప్పులు చెరిగారు. - మిగతా2లో



# ఒక్కసారిగా పేలిన బోటు.. ఎగిరిపడిన ప్రయాణికులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో బోటు అనుమానాస్పద పేలుడు ఘటన కలకలం రేపింది. మియామి నగరంలోని ప్రసిద్ధ హాలోవర్ సాండ్‌బార్ సమీపం బిస్కేన్ బే ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 14 మంది పర్యాటకులు బోటులో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. - మిగతా2లో



## తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా తెలంగాణలో సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ - మిగతా2లో

# తెలంగాణ పై బీజేపీది సవతి తల్లి ప్రేమ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ పై మొదటి నుంచి బీజేపీ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఈ 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు తీసుకువచ్చిన నిధులు ఎంతో బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు చెప్పాలని ఆయన - మిగతా2లో



## బాలిక పై లైంగిక వేధింపులు.. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడి పై పోక్సో కేసు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణల పై ఆయనపై పోక్సో కేసు నమోదు కాగా, తనను పెళ్లి చేసుకోవాలని, లేదంటే రూ.5 కోట్లు ఇవ్వాలని సదరు యువతి కుటుంబం బ్లాక్‌మెయిల్ చేస్తోందంటూ భగీరథ్ ఎదురు ఫిర్యాదు చేశారు. ఈ పరస్పర ఫిర్యాదులతో - మిగతా2లో

# కేరళ ముఖ్యమంత్రి పదవి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఎన్నికల ఫలితాలు వెలువడి ఆరు రోజులు అవుతున్నా కేరళలో ముఖ్యమంత్రి ఎంపిక ఇంకా పూర్తి కాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేయాలనే అంశంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ఎంపీలు, మిత్ర పక్షాలతో ఇప్పటికే ఏఐసీసీ పరిశీలకులు చర్చలు జరిపారు. అభిప్రాయ సేకరణ కూడా పూర్తయింది. - మిగతా2లో



## పెరంబూర్‌కే విజయ్ ఓటు.. తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తమిళనాడు కొత్త ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ఇవాళ తిరుచ్చి (ఈస్ట్) అసెంబ్లీ నియోజకవర్గానికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రెండు స్థానాల్లో గెలిచిన ఆయన, పెరంబూర్ నియోజకవర్గాన్ని నిలుపుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అసెంబ్లీ సెక్రటేరియట్ ఆదివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్‌లో జరిగిన తమిళనాడు - మిగతా2లో



## పెరంబూర్‌కే విజయ్ ఓటు.. తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా

-మొదటిపేజీ తరువాయి

ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం, రెండుచోట్ల గెలిచిన అభ్యర్థులు ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధన మేరకే విజయ్ తిరుచ్చి ఈస్ట్‌ను వదులుకుని, పెరంబూర్‌కు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయం తీసుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి జయలలిత తర్వాత, తమిళనాడులో ఏకకాలంలో రెండు నియోజకవర్గాల్లో పోటీ చేసి గెలిచిన నేతగా విజయ్ నిలిచారు. ఇదిలా ఉండగా, కొత్తగా ఎన్నికైన 17వ తమిళనాడు అసెంబ్లీ తొలి సమావేశం సోమవారం (మే 11) ఉదయం 9.30 గంటలకు జరగనుంది. కొత్త ఎమ్మెల్యేలందరూ తమ ఎన్నికల ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలని అసెంబ్లీ కార్యదర్శి కోరారు. మే 12న స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. నేడు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. తనది సామాన్యుడి ప్రభుత్వమని, సామాజిక న్యాయమే లక్ష్యమని ఆయన తన తొలి ప్రసంగంలో స్పష్టం చేశారు. కాగా, విజయ్ రాజీనామా చేసిన తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం నుంచి వీసీకే పార్టీ అధినేత థోళ్ తిరుమావళవన్ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. టీవీకే పార్టీకి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ రావడంలో వీసీకే పార్టీ సహకారం కూడా ఉంది. ఆ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యే ఉన్నారు. టీవీకే పార్టీకి మద్దతు ప్రకటిస్తూ నిన్న వీసీకే లేఖ ఇవ్వడంతో విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది.

## కేరళ ముఖ్యమంత్రి పదవి

-మొదటిపేజీ తరువాయి

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తన సన్నిహితుడు కేసీ వేణుగోపాల్ వైపు మొగ్గుచూపుతున్నారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో మల్లిఖార్జున ఖర్గేను కలవడాని కంటే ముందే రాహుల్ గాంధీ.. వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. తాజాగా జరిగిన మీటింగ్‌లో రాహుల్ గాంధీ పోస్టర్ల వివాదాన్ని ప్రస్తావించారు. సతీశన్‌పై వస్తున్న ఆరోపణల గురించి ప్రశ్నించారు. సతీశన్ స్పందిస్తూ.. వేణు గోపాల్‌ను ముఖ్యమంత్రిని చేయటం తనకు ఏమాత్రం ఇష్టం లేదని తేల్చి చెప్పారు. వేణుగోపాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హోదాలో ఉంటూ.. పార్టీలో క్యాంపులు, గ్రూపులను తయారు చేసేందుకు ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెచ్చారని సతీశన్ ఆరోపించారు. తాను ఎప్పుడూ స్వంత ప్రయోజనాల కోసం గ్రూపులను తయారుచేయడానికి పనిచేయలేదని, కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా సేవలందించినప్పుడు అందరినీ కలుపుకుని వెళ్లానని చెప్పారు. నెన్మారా, కజకూటం, వడకంచేరి, నెడుమంగాడ్, చేర్తలా నియోజకవర్గాలలో వేణుగోపాల్ చెప్పిన అభ్యర్థులను కాకుండా వేరే వాళ్లను నిలబెట్టి ఉంటే.. పార్టీ మరిన్ని స్థానాలు గెలుచుకుని ఉండేదని సతీశన్ రాహుల్‌కు చెప్పారు. కాగా, ముఖ్యమంత్రి బరిలో వేణుగోపాల్, సతీశన్‌తో పాటు పార్టీ సీనియర్ నేత రమేశ్ చెన్నితాల కూడా ఉన్నారు. ఈ ముగ్గురిలో వేణుగోపాల్ వైపే అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు సమాచారం.

## తెలంగాణ పై బీజేపీది సవతి తల్లి ప్రేమ

-మొదటిపేజీ తరువాయి

గుజరాత్‌లో గిప్ట సిటీ ఏర్పాటు చేసి.. పారిశ్రామిక రాయితీలు ఇస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు కూడా రాయితీ ఇస్తే బాగుండేది.. కాని తీరని అన్యాయం చేశారంటూ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం లేకపోవడంతో సొంత నిధులతో చేపట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రధాని మోదీని చూడగానే తెలంగాణ బీజేపీ నాయకులు నోరుమెదపడం లేదని వ్యంగ్యంగా అన్నారు. కేంద్రం ఇచ్చే గ్రాంట్లు, నిధులు అన్నింట్లో ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే.. తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు. ఏపీకి నిధుల వరద పారుతోందని గుర్తు చేశారు. ఎంపీలను గెలిపించిన తెలంగాణను మాత్రం పట్టించుకోవడం లేదంటూ కేంద్రంలోని బీజేపీ నేతలపై నిప్పులు చెరిగారు. బీజేపీ ఎంపీల నోరు పెద్దదని.. ప్రతిపక్షాలను విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం నిధులు, ప్రాజెక్టులు తీసుకువద్దామన్న ఆలోచన చేయడం లేదంటూ బీజేపీ ఎంపీలకు చురకలంటించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు అనేక అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ఏటీఎం సెంటర్ అని, కేసీఆర్ కుటుంబం అవినీతిమయం అని ప్రధాని మోదీ అనేక సార్ల పేర్కొన్నారని తెలిపారు. దేశంలోనే అత్యధిక అవినీతి కలిగిన రాష్ట్రం తెలంగాణ అని మోదీ విమర్శించారని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఈగ కూడా వాలనివ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఒక్క కేసుపైన కూడా విచారణ జరపలేదని వివరించారు. వంద రోజుల్లో కేసీఆర్‌ను జైలులో వేస్తామని బీజేపీ నాయకులు అన్నారని గుర్తు చేశారు.

## ఒక్కసారిగా పేలిన బోటు.. ఎగిరిపడిన ప్రయాణికులు..

-మొదటిపేజీ తరువాయి

హాలోవర్ సాండ్‌బార్ ప్రాంతం పర్యాటకులతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా వారాంతాల్లో ఇక్కడికి సందర్శకులు భారీ వస్తుంటారు. అయితే, శనివారం నాడు పర్యాటకులతో వెళ్తున్న ఓ చార్టర్ బోటులో అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి బోటు నుంచి ప్రయాణికులు ఎగిరి నీటిలో పడ్డారు. ఒక్కసారిగా భారీ పేలుడు జరగడంతో చుట్టుపక్కల ఉన్న పర్యాటకులంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న మియామి డేడ్ ఫైర్ రెస్క్యూ బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నాయి.ఈ ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించాయి. అనంతరం 11 మంది బాధితులను సమీప ఆస్పత్రులకు తరలించారు. బోటులో గ్యాస్ లీకేజీ కారణంగానే పేలుడు జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

# మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...
# ఆ పెద్ద మనసుతో సహకరించండి

-మొదటిపేజీ తరువాయి

దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది. దేశ జనాభాలో 3% కంటే తక్కువ ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5% వాటాను తెలంగాణ అందిస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాలు గ్రోత్ ఇంజన్ల వంటివని, ఈ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నగరాల నుంచి వచ్చే అభివృద్ధి ప్రతిపాదనలకు సత్వరమే అనుమతులు ఇచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ లేదా సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు."మా ప్రతిపాదనలన్నింటినీ మీ ముందు ఉంచుతాం" అని కోరారు.

# ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. ట్రాఫిక్ ఒత్తిడి, ప్రజా రవాణా అవసరాలు పెరుగుతున్నాయి. అందుకే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో విస్తరణను అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా ఎంచుకుంది. ఇప్పటికే మెట్రో ఫేజ్--1ను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ నుంచి 100 శాతం వాటా కొనుగోలు చేసింది. విస్తరణకు అడ్డంకులు తొలిగిపోవటంతో ఫేజ్--2 విస్తరణకు కేంద్రం తక్షణం ఆమోదం ఇవ్వాలని రాష్ట్రం కోరుతోంది. మొత్తం 122.9 కి.మీ. విస్తరణకు సుమారు రూ.38,595 కోట్ల ప్రాజెక్టుకు జాయింట్ వెంచర్‌లో చేపట్టేందుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలి.

### మూసీ నది పునరుజ్జీవనం

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం తగిన సహకారం అందించాలి. మూసీని కేవలం శుద్ధి ప్రాజెక్టుగా కాకుండా, నగర పర్యావరణం, ప్రజా ఆరోగ్యం, పర్యాటకం, పట్టణ సుందరీకరణకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టుగా ఎంచుకుంది. కేంద్రం ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలి. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు జాతీయ స్థాయి అర్బన్ రివర్ పునరుద్ధరణ ప్రాజెక్టుగా పరిగణించి కేంద్రం త్వరగా నిధులు, అనుమతులివ్వాలి.

### రీజినల్ రింగ్ రోడ్

తెలంగాణ అభివృద్ధికి కీలకమైన రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు నిధులు మంజూరు చేయాలి. దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు అనుమతులు వెంటనే అప్రూవ్ చేయాలి. రీజనల్ రింగ్ రోడ్డు పూర్తైతే హైదరాబాద్‌పై రవాణా ఒత్తిడి తగ్గి, చుట్టుపక్కల జిల్లాల్లో పెట్టుబడులు, ఉపాధి, రవాణా సౌకర్యాలు పెరుగుతాయి.

### గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్‌ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం చొరవ చూపాలి.

### రేడియల్ రోడ్లు

ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లను నిర్మించాల్సి ఉంది. రేడియల్ రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.45 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. వీటిని రాష్ట్ర రోడ్లుగా కాకుండా, జాతీయ అభివృద్ధి కారిడార్లుగా పరిగణించాలి.

### హైదరాబాద్ సిగ్నల్ ఫ్రీ ప్రాజెక్ట్

హైదరాబాద్‌ను సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ రిలీఫ్ నగరంగా మార్చే ప్రాజెక్టు కేంద్రం ఆర్థిక సాయం అందించాలి. ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లు, జంక్షన్ అభివృద్ధి, ప్రధాన జాతీయ రహదారుల విస్తరణకు నిధులివ్వాలి. ఈ ప్రాజెక్టులు పూర్తైతే ప్రయాణ సమయం తగ్గి, ఇంధన వినియోగం, కాలుష్యం, ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతాయి.

### సెమీ కండక్టర్ ప్రాజెక్టులు

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ఫ్యాబ్ సిటీ, ఫ్యూచర్ సిటీ పరిసరాలను సెమీకండక్టర్--ఎలక్ట్రానిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద తెలంగాణకు తక్షణ ప్రాధాన్యం ఇవ్వాలి. ఇప్పటికే కేంద్ర పరిశీలనలో ఉన్న ప్రాజెక్టులకు తుది ఆమోదం ఇవ్వాలి.

## తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "నేటి భారత్ 'రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్' మీద నడుస్తోంది. అదే సమయంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కూడా వేగంగా నిర్మిస్తోంది. ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి, తెలంగాణ కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తాయి" అని మోదీ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పుడు, మన టెక్స్‌టైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో టెక్స్‌టైల్ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. "గత 12 ఏళ్లుగా ఆధునిక కనెక్టివిటీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు... ఇలా ప్రతి రవాణా మార్గంపై అపూర్వమైన పెట్టుబడులు పెడుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయింది. కేవలం జాతీయ రహదారుల కోసమే సుమారు రూ. 1.75 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాం" అని వివరించారు. రైల్వే బడ్జెట్‌పై మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్ రూ. 1,000 కోట్ల కంటే తక్కువగా ఉండేది. కానీ నేడు ఒక్క తెలంగాణకే ఈ ఏడాది రూ. 5,500 కోట్ల బడ్జెట్ కేటాయించాం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి" అని తెలిపారు. ప్రపంచంలో ఇంధన భద్రత ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే తమ ప్రభుత్వం దీనిపై భారీగా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు. సౌరశక్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. "ఈ మౌలిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఇది తెలంగాణ యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. తెలంగాణలోని ప్రతి కుటుంబ సభ్యుని కలలను నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరింత వేగంతో పని చేస్తుందని హామీ ఇస్తున్నాను" అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

## బాలికపై లైంగిక వేధింపులు.. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్ సుచిత్ర ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల బాలిక తల్లి శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతేడాది డిసెంబర్ 31న మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో జరిగిన వేడుకల్లో బండి భగీరథ్ (24), తన కుమార్తెకు బలవంతంగా మద్యం తాగించి, అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన జరిగిన నాటి నుంచి బాలిక డిప్రెషన్‌లో ఉండటం వల్ల ఫిర్యాదు చేయడంలో ఆలస్యమైందని ఆమె తల్లి పోలీసులకు వివరించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భగీరథ్‌పై పోక్సో చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయ్ వర్ధన్ తెలిపారు. మరోవైపు సదరు బాలిక, ఆమె తల్లిదండ్రులు తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటూ భగీరథ్ కరీంనగర్ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్నేహితుల ద్వారా పరిచయమైన ఆమెతో స్నేహపూర్వక సంబంధం ఉందని, ఇప్పుడు తనను పెళ్లి చేసుకోవాలని, లేదంటే రూ.5 కోట్లు ఇవ్వాలని బెదిరిస్తున్నారని తన ఫిర్యాదులో ఆరోపించారు. ఇప్పటికే ఆమె తండ్రికి రూ.50 వేలు ఇచ్చినట్లు కూడా పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు బాలిక, ఆమె కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొన్ని కీలక అంశాలు కూడా వెలుగులోకి వచ్చాయి. సదరు బాలికతో తన స్నేహితులు కూడా వేధింపులు ఎదుర్కొన్నారని, వారి ఫిర్యాదుతో ఏప్రిల్ 21న నిర్మల్ పోలీస్ స్టేషన్‌లో ఆమెపై కేసు నమోదైందని భగీరథ్ తెలిపారు.

## గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులిచ్చింది

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ అభివృద్ధిలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాత్రను వివరిస్తూ కిషన్ రెడ్డి కీలక గణాంకాలను వెల్లడించారు. గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఏకంగా రూ. 12 లక్షల కోట్ల నిధులను కేటాయించిందన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల కోసం రూ. 1.85 లక్షల కోట్లు ఇచ్చామన్నారు. ఇందులో భాగంగా 5 వందేభారత్ రైళ్లు, 42 రైల్వేస్టేషన్ల అభివృద్ధి, అలాగే 3 బుల్లెట్ ట్రైన్స్ కూడా తెలంగాణకు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి కేంద్రమే 80 శాతం నిధులు ఇస్తోందని స్పష్టం చేశారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ప్రసంగించిన కిషన్ రెడ్డి.. 'ఇవన్నీ రాహుల్ గాంధీ ఇచ్చారా? లేక కేసీఆర్ తెచ్చారా? ఇది మోదీ ప్రభుత్వ నిబద్ధత కాదా?' అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేస్తూ.. ఆయన కేవలం ముస్లింల కోసమే పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ మత రాజకీయాలకు తెరలేపిందని, 'SIR' పేరుతో ప్రభుత్వం ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తోందని మండిపడ్డారు. 'పదేళ్లు ఒకే కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ, ఇప్పుడు గాంధీ కుటుంబం చేతిలో చిక్కుకుపోయింది. అబద్ధపు గ్యారంటీలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటు. కానీ మేము మాట తప్పం కాబట్టే కేంద్రంలో 3సార్లు అధికారంలోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

# ధాన్యం కుప్పలపైనే రైతు ప్రాణాలు పోతున్నాయి

-మాజీ ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట, మే 10 తెలంగాణ పత్రిక





ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు కుప్పలపైనే ప్రాణాలు కోల్పోతున్నారని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్ పేట, గాల్లిపెల్లి గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి చివరి వారంలో వరి కోతలు మొదలవుతాయని తెలిసినా సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. కేంద్రాల్లో తూకం వేయకపోవడం, లారీలు రాకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోతున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో కరోనా సమయంలోనూ ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుతం బీ-గ్రేడ్ పేరుతో ఎకరాకు రూ.700 నష్టం వస్తోందని, బస్తాకు కిలో తరుగు, రైస్‌మిల్లుల్లో కటింగ్‌లతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి యాసంగికి ఎగ్గొట్టారని, తేమ చూసేందుకు వారం, సంచులకు వారం, కాంటాకు వారం, లారీలకు వారం పడుతోందని మండిపడ్డారు. వడ్లతో పాటు సన్‌ఫ్లవర్, జొన్న, మక్కలు, శనగలు వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామగ్రామాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారు రవీందర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు చెరుకుపల్లి రాజిరెడ్డి, ముడుతల వెంకటేశం, కవటం రాములు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం అనంతరం దేవాలయాలకు విరాళాల అందజేత

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 10



జగిత్యాల శ్రీరామ్ బస్తీలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవాలలో భాగంగా హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతల నుండి స్వీకరించిన విరాళాలలో మిగిలిన నిధులను శ్రీరామ్ బస్తీలోని పురాతన దేవాలయాల అభివృద్ధి కోసం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయనికి 15,001, పెద్దమ్మ దేవాలయనికి 11,111 విరాళంగా అందజేయగా, వెంకటేశ్వర స్వామి దేవాలయానికి స్టీల్ గ్లాసులు అందించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దేశభక్తి, సేవా భావంతో సమాజానికి ఎన్నో సేవలు అందిస్తోందని అన్నారు. హిందూ సమ్మేళనం ద్వారా సమాజంలో ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు బలం చేకూరుతుందని పేర్కొన్నారు. దాతలు అందించిన విరాళాలను దేవాలయాల అభివృద్ధికి వినియోగించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ ధార్మిక కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు రంగు శేఖర్, ఉపాధ్యక్షులు తుదిగని శంకర్, సహాయ కార్యదర్శి గట్ల శ్రీనివాస్, కౌన్సిలర్ సిరిపురపు శ్రీలత శ్రీనివాస్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, సభ్యులు రాగిల్ల భార్గవ్, జిల్లా సాయికృష్ణ, పిసుక నరేందర్, మ్యాన కైలాస్, కోరుకంటి సాయి, చెని తిరుపతి, గట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ పంపిణీ

-పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్, డిఎస్పీ పురుషోత్తం రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 10



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, ఆపి ప్రివెంటివ్ హెల్త్ క్లినిక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు ట్రై సైకిల్స్ ను అందజేసే కార్యక్రమం పావని కంటి హాస్పిటల్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జగిత్యాల పూర్వ అధ్యక్షుడు, శాసన సభ్యుడు డా.సంజయ్ కుమార్, జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా రోటరీ క్లబ్,ఆపి,రెడ్ క్రాస్ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవలో ముందుకు వస్తూ వారి వంతు బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు ఆయా సంస్థలకు అభినందనలు చెబుతున్నామన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా జగిత్యాల ప్రాంతంలో సేవయే పరమావధిగా తాము కలిసి చేస్తున్న కృషి ఫలితంగానే ఈరోజు ప్రజలందరి ఆదరణతో శాసనసభ్యుడి స్థాయికి ఎదగగలిగానని అన్నారు. ప్రధానంగా ఉచిత కంటి ఆపరేషన్లు, దివ్యాంగులకు ట్రై సైకిల్స్, అర్హులైన వారికి ఉపకరణాలు, విద్యార్థులకు కంటి పరీక్షలు, రోటరీ గంగా పేరుతో మంచినీటి ట్యాంకులు ఏర్పాటు, ఉచిత వైద్య శిబిరాలు లాంటి సామాజిక కార్యక్రమాలను ఎలాంటి లాభాపేక్ష లేకుండా టీం వర్క్ గా నిర్వహిస్తున్నామని వివరించారు. డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రోటరీ,ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లాంటి సంస్థలు నిర్వహించే కార్యక్రమాలు పేద ప్రజలకు సమాజంలో ఎంతగానో ఉపయోగపడటం అభినందనీయమని వారు చేస్తున్న కృషి హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ కరుణాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, కార్య నిర్వాహక సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్,కొత్త ప్రతాప్, టీవీ సూర్యం, డా. వెంకటేశ్వర్, డా.విజయ్, డా.శేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, కౌన్సిలర్ లు మమత, రాజ్ కుమార్,గంగమల్లు,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

-ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు బయలుదేరిన జిల్లా బిజెపి నాయకులు, 23 వ వార్డు నాయకుడు బొజ్జ పరశురాములు మాదిగ

తెలంగాణ పత్రిక సూర్యాపేట మే 10




సూర్యాపేట తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని 23 వ వార్డు, బిజెపి జిల్లా నాయకుడు బొజ్జ పరశురాములు మాదిగలి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 23 వ వార్డు నుండి సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ నందు బిజెపి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి భారీ బహిరంగ సభకు తరలి వెళ్లే వాహనాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న ఈ సభను జయప్రదం చేయడంతో పాటు తెలంగాణలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లడం జరిగింది అన్నారు. రాష్ట్ర ప్రజలు అవినీతి రహిత పాలన కోరుకుంటూ బిజెపి వైపు చూస్తున్నారన్నారు. నిర్లక్ష్యపు, అవినీతి కాంగ్రెస్ పాలనను అంతమొందించేలా ప్రజలంతా ఏకమవుతున్నారాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని ఆరోపించారు. జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి, బిజెపి నాయకులు తుక్కాని మన్మధ రెడ్డి రంగరాజు రుక్మారావు పాండురంగాచారి బూర మల్సూర్ ఆధ్వర్యంలో జిల్లాలో బిజెపి బలోపేతం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రజలు తరలి వెళ్లారు.

# ఇసుక టిప్పర్ పట్టివేత

ముధోల్: 10మే(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లో పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను ఆదివారం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ముధోల్ లోని హనుమాన్ టెంపుల్ వద్ద తనిఖీలు చేపట్టగా ఇసుక టిప్పర్ కు సంబంధించిన అనుమతులు, రవాణ పత్రాలు లేకపోవడంతో పట్టుకున్నామన్నారు. ఇసుక ను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే పోలీసులు రెవెన్యూ అధికారులునిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామన్నారు. ప్రజలు ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నాకు జన్మనిచ్చిన

మా అమ్మ,,మల్లమ్మ,,ను స్మరిస్తూ.అక్షర నివాళి అమ్మకు ప్రేమతో

మే 10 మదర్స్ డే సందర్భంగా

(కొత్తగూడెం ఆర్ సి మే 09 తెలంగాణ పత్రిక)



అద్వైత మూర్తి మా
అమ్మ,
అనంత సంస్కార కీర్తి
,,తూముల మల్లమ్మ,,
కష్టాలుకడగల్లుభరిస్తూ
కడుపు తీపితో
కన్నావమ్మా ఎనిమిది
మంది సంతానాన్ని,
సంపాదన తక్కువున్న
ఆ రోజుల్లో
సాదినావమ్మమమ్మల్ని
ఏలోటు రాకుండా
ఎప్పుడునీవువడ్డించిన వడ్డన
మాత్రమే తెలుసు మాకు,
నీవు ఎప్పుడుతిన్నావో
ఎన్నిపస్తులున్నావో
తెలియలేదమ్మామాకు నీ
క్రమశిక్షణ ప్రేమ ఆశీర్వాదముతో
మేముప్రయోజకులమై
నిన్ను కంటికి రెప్పలా
చూసుకోవాలని
అనుకున్నంతలోనే
మా కంటికి
దూరమైపోయావమ్మా,
భౌతికంగానీవుమాకు
దూరమైనమాహృదయ
మందిరాలలో కొలువై
ఉన్నావమ్మా,
ని గర్భనజన్మించిన
ఈ.. మా.. జన్మ ధన్య
మమ్మ,
ఎన్నిజన్మలకైనాతీరనిదమ్మా నీవు
మాకు అందించిన నీ ప్రేమ
కరుణారుణం
మరుజన్మఅంటూఉంటే
మా బిడ్డలకుబిడ్డవై జన్మించి
.నీరుణంతీర్చు కునే
వరంమాకీయమ్మ, జన్మ జన్మలకు
నీ బిడ్డలుగానే.,.....పుడతామ్మా,

తూముల శ్రీనివాస్

## ఇల్లు లేని నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-మాజీ జెడ్పీటీసీ తిర్మల్ గౌడ్



కామారెడ్డి, మే 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచి, ఇందిరమ్మ గృహ నిర్మాణాలను మంజూరు చేస్తుందని కామారెడ్డి జిల్లా దోమకొండమాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ అన్నారు. దోమకొండలో ఆదివారం గోసానిపల్లి గౌరమ్మ- లక్ష్మణ్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం సందర్భంగా తిర్మల్ గౌడ్ నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితో దోమకొండ మండలంలో 433 ఇల్లు మంజూరు అయ్యాయన్నారు. 422 ఇళ్ల నిర్మాణాలకు మార్కవుట్ చేయగా, 346 బేస్మెంట్ లెవల్, 223 గోడ లెవెల్, 168 స్లాబ్ లెవెల్, 24 ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితో ఇల్లు లేని నిరుపేదలు గూడు నిర్మించుకొని నివాసముంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఉమకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు, నాయకులు అబ్రబోయిన రాజేందర్, నయీం , బాలరాజు, నర్సింలు, రాజయ్య పాల్గొన్నారు.

## దోమకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పిన్నెం నాగేంద్ర వర్మ ఎంపిక

కామారెడ్డి, మే 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాగేంద్ర వర్మను ఎంపిక చేస్తూ. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆదేశానుసారం నాగేంద్ర వర్మను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా ఎంపీగా చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర వర్మ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన షబ్బీర్ అల్లికి. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇలియాస్ కు. జిల్లా కాంగ్రెస్. మండల కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## షబ్బీర్ అలీని కలిసిన మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర వర్మ

**కామారెడ్డి ,మే 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కొత్తగా నియామకమైన పిన్నెం నాగేంద్ర వర్మ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నీ ఆయననివాసంలో ఆదివారం కలిసి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్పించినందుకు శాలువాతో సన్మానం చేశారు. తనపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విప్పించినందుకు మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## కామారెడ్డి రక్తదాతల సమూహం , ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కి తల సేమియా సొసైటీ అవార్డులు

**-అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించి 16 అవార్డులు**



**కామారెడ్డి, మే 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో తలసేమియా బాధిత చిన్నారుల కోసం అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను 16 అవార్డులను అందుకోవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2023 నుండి 35 పైగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 6000 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి తల సేమియా బాధిత చిన్నారులకు అందజేయడం జరిగిందని, ప్రస్తుతం వేసవికాలం కావడంతో చిన్నారులకు కావలసిన రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను బాధిత చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,జాలిగామ శ్రీకాంత్, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకటేష్,ఆధ్యాత్మిక విభాగం, అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్ లు పాల్గొన్నారు.

## వివాహ శుభ కార్యాలలో నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్ /వీణవంక ప్రతినిధి, మే 10( తెలంగాణ పత్రిక).**

హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలలో పలు వివాహ శుభకార్యాలు, వివాహ రిసెప్షన్ కార్యక్రమాల్లో ఆదివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాల తో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ దిలీప్ కుమార్, వైస్ చైర్మన్ జావిద్,హుజూరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రస్తుత కౌన్సిలర్ గందే శ్రీనివాస్, ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ సరికొమ్ముల పావని వెంకటేష్, కమలాపూర్ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు, వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు ఎం.ఏ ఫెరోజ్, చింతల శ్రీనివాస్, గంద్రపల్లి సర్పంచ్ తోట లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పతకాల రమేష్,సీనియర్ నాయకలు మహిపాల్ రెడ్డి ,మైనారిటీ నాయకులు అంజాద్ ఖాన్, యాసిన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ అశోక్ కుమార్ ని కలిసిన డిఎస్పి పురుషోత్తం రెడ్డి

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 10**



జగిత్యాల సబ్ డివిజన్ డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తం రెడ్డి పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లుగా మళ్లీ పాతవారికి అవకాశం కల్పించిన ప్రభుత్వం

**కామారెడ్డి, మే 10 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**




ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పగ్గాలు మళ్లీ పాత చైర్మన్ల చేతికే వెళ్లాయి. ఇప్పటికే పాలక వర్గాల గడవు ముగియగా కొన్నాళ్లు చైర్మన్లనే ఇన్ చార్జీలుగా కొనసాగించిన ప్రభుత్వం వారి పాలకమండళ్లను కూడా రద్దు చేసి పర్సన్ ఇన్ చార్జ్ ల పాలన తీసుకువచ్చింది. దీంతో పీఏసీఎస్ చైర్మన్లు కోర్టుకు వెళ్లారు. కోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో మళ్ళీ వారికే చైర్మన్ల బాధ్యతలను అప్పగించింది. దీంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా చైర్మన్లు మళ్లీ బాధ్యతలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 144 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. 2020 ఫిబ్రవరి నెలలో ఈ సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. ఐదేళ్ల పాలకమండలి గడువు 2025 ఫిబ్రవరి 14తో ముగిసింది. అయినప్పటికీ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆరు నెలల పాటు ప్రభుత్వం చైర్మన్లకే ఇన్చార్జి బాధ్యతలను అప్పగించింది. ఆరు నెలల కాలం ముగిసిన తర్వాత మరో ఆరు నెలలు గడువు పొడిగించింది. ఈ ఆరు నెలల కాలం మూగికముందే ప్రభుత్వం పాలకమండలను రద్దుచేసి 2025 డిసెంబర్ 18 నుంచి ప్రత్యేక పాలన పేరిట పర్సన్ ఇన్చార్జీలను నియమించింది. దీంతో చైర్మన్లు కోర్టును ఆశ్రయించారు. ఎన్నికల నిర్వహించే వరకు తమకే ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వాలని కొనడంతో కోర్టు వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. దాంతో ఈ నెల 4 నుంచి పాత చైర్మెన్లకే ఇన్చార్జి బాధ్యతలను ఇవ్వాలని ఆదేశించింది. ప్రస్తుతం సహకార సంఘాల చైర్మన్ గా మాజీలు మళ్లీ ప్రమాణ స్వీకారం చేసి తాజాగా బాధ్యతలు తీసుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరైన గుడిసెలోనే దుర్భర జీవితం

**-కటిక పేదరికంతో జీవనం కొనసాగిస్తున్న వృద్ధురాలు.**
**-పింఛన్ కోసం ఎదురుచూపులు**

**వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 10 (తెలంగాణ పత్రిక):**



వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామానికి చెందిన జాజాల చిన్న మొగులమ్మ కుటుంబ పరిస్థితి హృదయ విదారకంగా మారింది. భర్త నరసింహులు మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, ప్రస్తుతం ఆమె తన కుమారుడుమహిపాల్ పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న మహిపాల్ సంపాదనతోనే వారి జీవితం నెట్టుకొస్తోంది. అనారోగ్యంతో బాధపడుతున్న మొగులమ్మకు ఇప్పటివరకు వితంతు పింఛన్ మంజూరు కాలేదని ఆమె వాపోయింది. చేతి వృత్తితోనే పొట్ట పోసుకునే ఈ కుటుంబం నేటికీ పూరి గుడిసెలోనే నివాసం ఉంటోంది. ప్రభుత్వం ధర్మారం గ్రామాన్ని ఇందిరమ్మ పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేసి 116 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, అందులో 30 ఇళ్లు ఎల్-3 పరిధిలో ఉండటంతో నిర్మాణ అనుమతులు నిలిచిపోయాయి. వాటిలో మొగులమ్మకు మంజూరైన ఇల్లు కూడా ఉండటంతో ఆమె కుటుంబం ఇంకా గుడిసెలోనే జీవనం సాగిస్తోంది. గ్రామంలో చాలా కుటుంబాలకు ప్రభుత్వ పథకాల లబ్ధి అందుతున్నప్పటికీ, అత్యంత నిరుపేద అయిన మొగులమ్మ కుటుంబానికి మాత్రం ఎలాంటి సహాయం అందకపోవడం బాధాకరమని గ్రామస్తులు పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆమె కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించే ఎన్ఎంపీఎస్ పథకానికి మొగులమ్మ పేరును ఆన్లైన్లో దరఖాస్తు చేయనున్నట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త ఫించన్లు మంజూరు కాకా పోవడంతో ఆమెకు ఫించన్ అందలేదని తెలిపారు.

## రేపటి నుంచి వాలీబాల్ పోటీలు: ఎస్.ఐ టీవీఆర్ సూరిలి




**మంగపేట, మే 10 (తెలంగాణ పత్రిక):**




మంగపేట మండల కేంద్రంలో రేపటి నుంచి ఉత్సాహభరితమైన ప్రారంభం కానుంది. ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఈ క్రీడా సంబరాలకు సంబంధించిన వివరాలను స్థానిక ఎస్.ఐ టీవీఆర్ సూరి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మండలంలోని యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు వారిలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ మైదానంలో ఈ టోర్నమెంట్ జరగనుంది. కేవలం ఆటల కోసమే కాకుండా, సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం యువతను చైతన్యపరచడం ఈ టోర్నీ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనేందుకు ఇప్పటికే అనేక జట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని, ఇంకా ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈరోజు లేదా రేపు ఉదయం లోపు తమ జట్ల వివరాలను అందజేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. మండల పరిధిలోని యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్.ఐ టీవీఆర్ సూరి పిలుపునిచ్చారు.

## ఘనంగా మా అనాధ వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు

**-ఇంతమంది అమ్మ ప్రేమను పొందడం దేవుడిచ్చిన గొప్ప వరం**
**-సర్పంచ్ మల్లు గారి పద్మ సేవారత్న నంది అవార్డు గ్రహీత ఆశ్రమ నిర్వాహకులు మల్లు గారి నరసయ్య గౌడ్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 10**




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వృద్ధాశ్రమంలోని తల్లులకు శాలువాలతో ఘనంగా సన్మానించి తల్లుల ఆశీర్వాదం సర్పంచ్ మల్లుగారి పద్మ మా అనాధ ఆశ్రమం నిర్వాహకులు మల్లు గారి నర్సా గౌడ్ పొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ తల్లిని గౌరవించాలని తల్లి ఉంటే సర్వస్వం ఉన్నట్టేనని ప్రతి తల్లి అవసాన దశలో ఉన్నప్పుడు అందరూ సేవ చేస్తేనే తల్లి రుణం తీర్చుకున్న వారం అవుతామని తల్లికి ఎంత సేవ చేసినా తల్లి రుణం తీరదని కొనియాడారు.

## బోధన్ గోశాల కమిటీ సభ్యులకు 39వేలు ఆర్థిక సహాయం

**-బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో**

**కోటగిరి తెలంగాణ పత్రిక మే 10.**



నిజామాబాద్ జిల్లా బోధన్ ఏకచక్రశ్వర గోశాలలో గత కొన్ని రోజుల క్రితం సుమారుగా 4 లక్షల విలువ చేసే గడ్డి కట్టలు (పశుగ్రాసం) దగ్ధమైంది. పశుగ్రాసం దగ్ధమైన విషయం తెలుసుకుని బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సామాజిక సేవకుడు, రక్తదాన ఫౌండర్ ,గోమాత సేవకుడు సితలే రమేష్ ఫోన్ వాట్సాప్ స్టేటస్ ద్వారా గో సేవకులు వారి స్నేహితుల ద్వారా పోతంగల్ కోటగిరి బీర్కూర్ మిత్ర బృందం పాడి రైతుల సహకారంతో నగదుగా 39వేల రూపాయలు బోధన్ గోశాల కమిటీ సభ్యులకు అందజేశారు. ఆరు వందల యాభై గడ్డి కట్టలను విరాళంగా గోశాలకు అందజేశారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేసిన వారితోపాటు గడ్డిని విరాళంగా అందజేసిన యువకులకు బోధన్ ఏక చక్రేశ్వర గోశాల కమిటీ తరపున శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షులు నేపాల్ సింగ్ (జీవన్ ఎలాక్ట్రికల్స్) గోసేవకులు సురేష్ ఈనాని, శ్రీనివాస్, చరణ్, ఆయిల్ శివ,సోలపూర్ శివ,దత్తు పటేల్ ,ప్రవీణ్ గౌడ్, సంతోష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు జట్టుకు 'కొమరం భీమ్ కప్' -- క్రికెట్ టోర్నీలో ఘన విజయం





మంగపేట, మే 10 (తెలంగాణ పత్రిక):
ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని మామిడిగూడెంలో "కొమరం భీమ్ యూత్" ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. వారం రోజుల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ టోర్నీలో మండలంలోని వివిధ గ్రామాల జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి టీం మరియు కోమటిపల్లి టీంలు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ హోరాహోరీ పోరులో మల్లూరు 11 జట్టు విజయం సాధించి ఛాంపియన్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య రామ్ ఆదేశాల మేరకు మంగపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. యువత విజ్ఞప్తి మేరకు కుంజ సూర్య రామ్ ఈ టోర్నీకి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు.

**-బహుమతుల వివరాలు:**
టోర్నీలో ప్రథమ స్థానంలో నిలిచిన మల్లూరు జట్టుకు రూ. 10,000 నగదు మరియు షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన కోమటిపల్లి జట్టుకు రూ. 6,000 నగదు మరియు షీల్డ్, తృతీయ స్థానంలో నిలిచిన తిమ్మంపేట జట్టుకు రూ. 4,000 నగదు మరియు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ మూరుకుట్ల నరేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ, నాయకులు మద్దెల ప్రవీణ్, కబ్బాక లక్ష్మన్, బాసారికాని నాగార్జున, రాజు, కుమార్, నాగచైతన్య, గ్రామ పెద్దలు మరియు కొమరం భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. టోర్నీ విజయవంతానికి సహకరించిన కుంజ సూర్యకు, శ్రీ సమ్మక్క సారక్క గిరిజన సొసైటీకి, మాజీ ఎంపీటీసీ మారబోయిన గోవర్ధన్‌కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ ప్రధాని మోదీ సభకు బయలుదేరి వెళ్లిన బిజెపి నాయకులు

వీణవంక ప్రతినిధి, మే 10 ( తెలంగాణ పత్రిక).
భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ రాకతో, హైదరాబాద్ లో ఆదివారం ఏర్పాటు చేసిన బిజెపి సభకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభకు బిజెపి నాయకులు అధిక సంఖ్యలో కదలి వెళ్లారు. వీణవంక మండలం నుండి మోధీ నాయకత్వంలో భారతదేశం మరింత వికసించేందుకు భారతీయ జనతా పార్టీ ఆదివారం హైదరాబాదులో భారీ సభ ఏర్పాటు చేయగా వీణవంక బిజెపి మండల నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బయలుదేరుతూ వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలకు పోటీపడుతూ, సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతూ, దేశంలోని ప్రతి ఒక్కరంగంలో పురోగతి సాధిస్తూ, దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచిన మహా మేధావి మోదీ అని, ప్రపంచ దేశాలకు సైతం భారతదేశాన్ని దిక్సూచిగా చూపెడుతూ, దేశంలో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ, వారి కుటుంబ జీవితాలను మెరుగుపరుస్తూ, పేదల జీవితాల్లో వెల్లులింపుతున్న మహా మేధావి, మన దేశ ప్రధాని అవ్వడం భారత పౌరుల అదృష్టమని, బిజెపి నాయకత్వంలో



హైదరాబాద్ నగరం మరింత అభివృద్ధి సాధిస్తుందని, తెలంగాణలో మెట్రో రైల్ ప్రాజెక్ట్ ప్రారంభించడంతో రాష్ట్ర రాజధానిలో గణనీయమైన అభివృద్ధి తో పాటు, ఆర్థికంగా రైల్వే వ్యవస్థ మరింత బలపడిందని, కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయతీలు అభివృద్ధి సాధించాయని, గ్రామాల్లో రోడ్లు, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, సామూహిక వృక్షాల పెంపకం, పేదలకు వందరోజుల పని దినాలు కల్పించడం, రైతులకు సబ్సిడీల పలు పథకాలు, పీఎం కిసాన్ పేరిట నగదు అందజేయుట, రైతు సంక్షేమం కి కట్టుబడి ఎరువులు అందజేయుట, పేదల సంక్షేమానికి కట్టుబడి గృహ నిర్మాణాలు చేపట్టుట వంటి పథకాలతో గ్రామాలలో పేదలు మోడీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో పయాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, బూత్ లెవెల్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**-ఊర్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

ఊర్కొండ మే 10 (తెలంగాణ పత్రిక)
నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో ఆదివారం రోజు బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ జడ్చర్లలో ఇప్పటివరకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయనీ మీరు చేసిన అభివృద్ధి ఏమి లేదనీ, కానీ ఒక మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే అనే ఒక ఆలోచన లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడడం అదొక్కటే నేర్చుకున్నారనీ మండిపడ్డారు. మీరు చేసిన అభివృద్ధి ఏంటో ఒకసారి చెప్పండి ఎమ్మెల్యే అని కోరారు, మీరు ఎలక్షన్లోకి రావడానికి ఎన్నో మాయమాటలు చెప్పరని అందులో ప్రతి ఊరులో బెల్టు షాపులు రద్దు చేస్తానన్నావు, ఫార్మా కంపెనీలో ఫార్మను అంట పెడతా అన్నావు అది ఎక్కడ జరగలేదు కదా అని అన్నారు.మీరు కేవలం ఫోటోలకు మాత్రం ఫోజులిచ్చుకోవడం పేపర్ యాడ్స్ ఇవ్వడం ఇది ఒకటే మీరు చేసిన పని అని అన్నారు.ఇకనైనా ఒక మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని విమర్శించడం మానుకోవాలని లేదనుకుంటే జడ్చర్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమాధానం చెబుతం అన్నారు.మా నాయకులు లక్ష్మారెడ్డి ఓపికమేరకే లక్ష్మారెడ్డి అభిమానులు ఓపికగా వింటున్నారని, ఎమ్మెల్యే ఇకనైనా ఇవన్నీ మానుకొని అభివృద్ధి పైన ధ్యాస పెట్టండి అని అన్నారు.అలాగే జడ్చర్ల నియోజకవర్గంలో మొక్కజొన్న కొనుగోలు చేపట్టడంలో ప్రభుత్వ ఉద్యోగులు యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన



వైఫల్యానికి చిరు ఉద్యోగులను బలి చేసి చేతులు దులుపుకోవడం సమంజసం కాదని.జిల్లా అధికారులకు, ఎమ్మెల్యేలకు కొనుగోళ్ల అంశంలో సరైన అవగాహన లేకపోవడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. జిల్లాలో మొక్కజొన్న ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు,ఎంత దిగబడి వస్తుంది అనేది అంచనా వేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీంతో పాటు ఎన్ని బ్యాగులు, లారీలు, గోదాములు వంటి అంశాలపై ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ అవేవీ లేకుండా మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను రోజుల తరబడి కల్లాల వద్దే పడిగాపులు కాయిస్తున్నారు.ఒక్క జడ్చర్ల లోనే కాదు రాష్ట్రమంతటా వడ్లు,మొక్కజొన్న కొనుగోలు చేయడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. తెలంగాణ అంతటా ఇదే విధంగా ఉద్యోగులను బలి చేస్తారా గతంలో జడ్చర్ల ప్రభుత్వాసుపత్రి మార్చురీలో శవాన్ని కుక్కలు పీక్కుతున్న ఘటనలో కూడా డాక్టర్లను బలి చేశారు. ప్రభుత్వము సరిగా పనిచేస్తే రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తే ప్రతిపక్షానికి అసలు పనే ఉండదు. మొక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యానికి అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాల్సి ఉంటుంది అని అన్నారు.మంచి చేసిన కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం రైతుబంధు రైతు బీమా ఉచిత కరెంటు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో ప్రతి గ్రామానికి సాగునీరు త్రాగునీరు ఆగిపోయిన అభివృద్ధిని ఆగిపోయిన సంక్షేమ పథకాలను తెచ్చుకుందాం కెసిఆర్ కి లక్ష్మారెడ్డికి అండగా నిలబడదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.


# ప్రధాని మోదీ పరేడ్ గ్రౌండ్స్ సభకు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

రెబ్బెన మండల ప్రతినిధి మే 10 తెలంగాణ పత్రిక:
హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నేడు నిర్వహించబోయే ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్ నుండి కొమరం భీం జిల్లా రెబ్బెన మండల బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ఆదివారం రోజున పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడుతూ నవభారత నిర్మాణం ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు నరేంద్ర మోదీ అని తాను చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివస్తున్నారు అని అన్నారు తెలంగాణలో మార్పు కోరుకుంటున్న ప్రజల గొంతుకగా ఈ సభ నిలుస్తుందని, రెబ్బెన మండలం నుండి వందలాది మంది కార్యకర్తలు ఈ మహాసభలో పాల్గొని తమ మద్దతు తెలుపుతున్నారని వారు పేర్కొన్నారు. భారత్ మాతాకీ జై మరియు జై బీజేపీ నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై కృష్ణకుమారి. జిల్లా కార్యదర్శి చెపూరి నవిన్ గౌడ్. మండల అధ్యక్షులు మల్రాజు రాంబాబు. వల్క శ్రీధర్ మండల స్థాయి నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు మరియు బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

తానూర్:09 మే (తెలంగాణ పత్రిక)



మద్యానికి బానిసై ఒకరు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తానూర్ మండలంలోని జౌల (కె) గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై షేక్ జుబేర్ తెలిపిన వివరాల ప్రకారం సావంత్ దేవానంద్ (35) అనే యువకుడు గత కొంత కాలంగా మద్యానికి బానిసై పని చేయకుండా తిరుగుతున్నాడు. తల్లిదండ్రులు, భార్య పని చేయమని మందలించడంతో ఈ నెల 8వ తేదీన వారితో గొడవపడ్డాడు.దీంతో భార్య మీరా, ఇద్దరు పిల్లలు పుట్టింటికి వెళ్లిపోగా తల్లిదండ్రులు గంగాబాయి,, రావు సబ్ లు, బంధువుల ఊరైన ముధోల్ కు వెళ్లిపోయారు. మనస్థాపానికి గురైన మద్యం మత్తులో పంట పొలంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. అటుగా వెళుతున్న రైతులు గమనించి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు.మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.మృతునికి ,కుమార్తె,కుమారుడు ఉన్నాడు.

# తోటి కార్మికుడి కుటుంబానికి చేయూత

**-5500 నగదు 50 కేజీల బియ్యం అందజేత**
**-ఆదర్శ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ ఆధ్వర్యంలో**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 10
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కర్రోళ్ల లింబాద్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఆతను ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవారు వీరిది నిరుపేద కుటుంబం వారి కుటుంబ దీనగాథ చూసినా తోటి ఆదర్శ ఆటో యూనియన్ కార్మికులు దినకర్మ కు తమ తమ స్థాయికి తగ తోచినంత డబ్బులను జమ చేయగా మొత్తం 5500 నగదు తో పాటు 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి ఆదివారం రోజున అందించారు ఈ కార్యక్రమంలో ఆదర్శ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ స్వామి కిషన్ భూమయ్య ఖలీల్ జనార్ధన్ పందిళ్ళ రాజు జంగం రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సమ్మర్ క్యాంపు

**-మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, హెచ్ఎం మహేశ్వర్**

పాపన్నపేట, ప్రతినిధి మే 10:(తెలంగాణ పత్రిక)
మండల కేంద్రమైన పాపన్నపేట పి యం శ్రీ ఉన్నత పాఠశాలలో ఈనెల 11 నుండి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ లు వెల్లడించారు. 6 నుంచి 9వ తరగతి చదివే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ క్యాంపుకు పాఠశాల పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భట్టు నాగరాజు ఇన్చార్జిగా వ్యవహరిస్తారని వారు వివరించారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతి భను వెలికితీసేలా సమ్మర్ క్యాంపు లు ఏర్పాటు చేసినట్లు వారన్నారు. మ్యూజిక్, యోగ, ఇండోర్ గేమ్స్, వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నైపుణ్యా న్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

## పదిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**-మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, హెచ్ఎం మహేశ్వర్.**

పాపన్నపేట, ప్రతినిధి మే 10:(తెలంగాణ పత్రిక)
ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు పాపన్నపేట ఉన్నత పాఠశా లలో ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ లు వెల్లడించారు. ఈనెల 12 నుండి ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి అన్నారు. ఈ తరగతులు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. మెదక్ జిల్లాలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారని, అందులో ఒకటి నర్సాపూర్ రెండవది పాపన్నపేటలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు .పాపన్నపేటలో ఏర్పాటు చేసిన కేంద్రంలో మెదక్ ,నిజాంపేట్, రామాయంపేట్, నార్సింగి, హవేలి ఘనపూర్, చిన్న శంకరంపేట ,పాపన్నపేట, టేక్మాల్ ,రేగోడు ,పెద్ద శంకరంపేట్ మండలాలకు చెందిన ఫెయిల్ అయిన విద్యార్థులు హాజరుకావాలని సూచించారు ఆయా మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని పంపించాలని కోరారు. విద్యార్థులకు రవాణా ఖర్చులు ఇవ్వడం జరుగుతుందని వారు వివరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం

GENERAL NEWS

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే పాయం



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 10.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలంలో వివిధ అనారోగ్య సమస్యలు మరియు అత్యవసర వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం అవసరమైన 30 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు రూ.15 లక్షల విలువైన చెక్కులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అందజేశారు.బయ్యారం క్రాస్ రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,జిల్లా నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తమిళనాడు ఎమ్మెల్యేను సన్మానించిన అంచనూర్ వాసి

కామారెడ్డి, మే 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తమిళనాడులో ని సెంజి అసెంబ్లీ నియోజకవర్గపు ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ ఏ . గణేష్ కుమార్ దోమకొండ మండలం అంచనూర్ వాసి, ప్రముఖ కంపెనీ సాఫ్ట్ వేర్ గుండు గోపి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తన స్నేహితుడైన గణేష్ కుమార్ ని ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరెన్నో పదవులు అధిరోహించి ప్రజల గుర్తింపును పొందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు శ్రీనివాస ప్రభు కౌశిక్, శ్రీనివాసన్ వినాయకం, పాప వెట్రి, తంగెళ్లపల్లి వేణుగోపాల్ పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయిలో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

–జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 10, తెలంగాణ పత్రిక



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ)లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణితోపాటు డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓలు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

–జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 10



మే, 11వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం





– వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దటంలో గురువుల పాత్ర కీలకం

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, మే 10.

ప్రముఖ సాహితీవేత్త, విశిష్ట ఉపాధ్యాయులు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువు అయిన ఎర్రా ప్రగడ రామమూర్తి విరచిత "స్వగతాలకు స్వాగతాలు", "నేనొక నిత్య విద్యార్థిని"లి పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాలను ఆవిష్కరించి రచయిత, విద్యా గురువైన ఎర్రా ప్రగడ రామమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "గురువు అనేది కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మహానుభావులు. నా గురువర్యులు రామమూర్తి అందించిన మార్గదర్శకత్వం, విలువలు, క్రమశిక్షణ నా ప్రజా జీవితానికి పునాది" అని అన్నారు.ఈ పుస్తకాలు సమాజానికి మార్గనిర్దేశం చేసే ఆలోచనలను అందిస్తాయని, యువతలో చదువుపై ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా "నేనొక నిత్య విద్యార్థిని" పుస్తకం జీవితాంతం నేర్చుకోవాలనే భావనను పెంపొందిస్తుందని, ప్రతి ఒక్కరూ చదవదగిన పుస్తకమని పేర్కొన్నారు. అలాగే "స్వగతాలకు స్వాగతాలు" పుస్తకం ఆత్మపరిశీలనకు దారి తీసే సాహిత్య కృతిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపారమని, ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని కొనియాడారు. గురువును సన్మానించడం తనకు గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో మానుకొండ నాగేశ్వరరావు, ఎన్ సి హెచ్ చక్రవర్తి, ఎర్ర ప్రగడ రామకృష్ణ, శత్రువేదుల నాగేంద్ర, దహంగాం సాంబమూర్తి, సన్నిధానం నరసింహారావు శర్మ, అమ్మిన శ్రీనివాసరాజు, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, సాహితీ ప్రియులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 10

80 మంది రోగులకు పరీక్షలు -- కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యురాలాజీ , నెఫ్రో తదితర విభాగాల్లో సేవలు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. కార్డియాలజీ , న్యూరాలజీ, యురాలజి/ నేఫ్రోలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ – శ్రీకర హాస్పిటల్, హైదరాబాద్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 80 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

–విభాగాల వారీగా రోగుల సంఖ్య

కార్డియాలజీ :28,
గ్యాస్ట్రో ఎంట్రాలజీ :10,
న్యూరాలజీ:24,
యూరాలజీ/నేఫ్రో: 18
మొత్తం - 80 మంది

ఈ హెల్త్ క్యాంప్‌ను డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు.అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డా. లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ ఆర్థిక సాయం అందజేత

–ఉదారతను చాటుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి

నంగునూరు, మే 10(తెలంగాణ పత్రిక):



యువ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఆదివారం సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని సిద్ధన్నపేట, గట్లమల్యాల, సంతోష్ నగర్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మరణించిన వారి కుటుంబాలను, అనారోగ్యంతో బాధ పడుతున్న వారిని పరామర్శించారు. ఆర్థిక సహాయం చేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సిద్ధన్నపేటకు చెందిన గౌరబోయిన కనకయ్య శనివారం మరణించిన విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వారి ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కనకయ్య మృతికి సంతాపం వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులకు గుండె ధైర్యం చెప్పారు. బాధలో ఉన్న కుటుంబానికి రూ. ఐదు వేల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన బండి లక్ష్మి మరణవార్త తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వెళ్ళి లక్ష్మి భర్త నర్సింలును, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి గుండె ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబానికి రూ.అయిదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గట్లమల్యాలలో ఆవుల సాగర్ సోదరి మరణించి విషయం తెలిసి వంగ రాజేశ్వర్ రెడ్డి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.అయిదు వేల ఆర్థిక సాయం అందించారు. సంతోష్ నగర్ లో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న దండ్ల రవిని పరామర్శించారు. బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. తక్షణ సాయం రూ. మూడు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. వంగ రాజేశ్వర్ రెడ్డి వెంట సిద్ధన్నపేట సర్పంచ్ సంగు పురెందర్, వార్డు సభ్యుడు ముత్యాల వెంకటస్వామి, గట్లమల్యాల మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్ తదితరులు ఉన్నారు.

# పాల్వంచ మండల యువజన కాంగ్రెస్‌అధ్యక్షుడిగా మంద సమరసింహారెడ్డి

కామారెడ్డి ,మే 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భవానిపేట గ్రామానికి చెందిన సమరసింహారెడ్డి మరోసారి నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం నుంచి రెండోసారి బాధ్యతలు అప్పగించినందుకు మంద సమరసింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమానికి పూర్తిస్థాయిలో సహకారం అందించిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ కీ జిల్లా యువజన అధ్యక్షులు చిట్టెపు మధుసూదన్ రెడ్డి అలాగే తన నియామకంలో ఏకపాత్ర పోషించి మద్దతుగా నిలిచిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇలియాస్, పాల్వంచ మండల అధ్యక్షులు రమేష్ గౌడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పరిధిలోని యువతను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శ్రమిస్తాన్ని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంద సమరసింహారెడ్డి నియమకము పట్ల మండల కాంగ్రెస్ శ్రేణులువర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఏక శిలపై గరుడుడు, హనుమంతుడు






-ప్రపంచంలోనే అరుదైన దేవాలయంగా ప్రసిద్ధి
-రాష్ట్రంలోనే ఎత్తైన ఆంజనేయుని విగ్రహం
-74 అడుగుల ఎత్తుగల ఆంజనేయ విగ్రహం, ముందు 10 అడుగుల గరుడ విగ్రహం
-హనుమాన్ దీక్ష సమయంలో 41 రోజుల పాటు అన్నప్రసాద వితరణ
-ఈ సంవత్సరం ఇప్పటికే పదివేల మందికి పైగా అన్నప్రసాద వితరణ
-ఒక భక్తుడి సంకల్పంతో దాతల సహాయంతో ఆలయం దినదినాభివృద్ధి
-ఘనంగా ప్రారంభమైన చింతగుట్ట గరుడ ఆంజనేయ వార్షికోత్సవాలు

నంగునూరు, మే 10 (తెలంగాణ పత్రిక):

గర్భగుడిలో ఏక(ఒకే) శిలపై గరుత్మంతుడు, ఆంజనేయుడు విగ్రహాలను ఎదురెదురుగా ఉండేవిధంగా చెక్కి ప్రతిష్ఠించిన చింతగుట్ట గరుడాంజనేయ స్వామి వార్షికోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రపంచంలోనే అరుదైన దేవాలయంగా ప్రసిద్ధి చెందిన దేవాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్రంలోనే ఎత్తయిన 74 అడుగుల ఆంజనేయుడు అభయ హస్తంతో దర్శనమిస్తుండగా ఆంజనేయుని ముందు పది అడుగుల ఎత్త గల గరుత్మంతుడు భక్తులకు స్వాగతం చెబుతూ దర్శనం ఇస్తారు. తిమ్మాయిపల్లికి చెందిన బెజగామ రవీంద్రప్రసాద్ సంకల్పంతో.. దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతోంది. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లిలో ప్రపంచంలోనే అరుదైన దేవాలయంగా ప్రసిద్ధి చెందిన చింతగుట్ట గరుడాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు ఈ నెల 12 వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ ధర్మకర్తలు బెజుగం నర్మద, రవీంద్రప్రసాద్ దంపతులు తెలిపారు.

-స్వయంభువులుగా లక్ష్మీనరసింహ స్వామి, ఏకశిలపై గరుత్మంతుడు, హనుమంతుడు

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి, భాషగూడెం, కోనాయిపల్లి కొండపాక మండలం బందారం గ్రామాల శివారుల మధ్య చింతగట్టుపై నున్న బండ సొరికెలో లక్ష్మీ నరసింహస్వామి స్వయంభువుగా వెలిశాడు. పక్కనే ఏకశిలపె (ఒకేశిలపై) హనుమంతుడు, గరుత్మంతుడు ఎదురెదురుగా స్వయంభువులుగా వెలిశారు. పూర్వ కాలంలోచింతగట్టుపై మునులు తపస్సు చేసుకుంటూ లక్ష్మీ నరసింహస్వామితో పాటు స్వయంవేత్తగా వెలిసిన గరుడాంజనేయస్వామికి నిత్యపూజలు చేసేవారని ప్రతీతి. సుమారు ఐదు వందల సంవత్సరాల కిందట ఇక్కడి పాలకులు ఆలయాన్ని నిర్మించి నిత్యపూజలు జరిపించారు. వందల సంవత్సరాల కిందట ప్రపంచంలోనే ఏకశిలపై ఎదురెదురుగా హనుమంతుడు, గరుత్మంతుడు సహజ సిద్ధంగా వెలసిన ఏకైక ఆలయంగా చెందిన శ్రీ గరుడ ఆంజనేయ దేవాలయం ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయానికి క్షేత్ర పాలకుడు నాగేంద్రుడు. నాగేంద్రుడు(పెద్ద నాగుపాము) అమావాస్య, పౌర్ణమి తిథుల్లో నిర్ణీత సమయంలో ఆలయ ప్రాంగణంలో ప్రధాన దేవతామూర్తుల చుట్టూ ప్రదక్షిణ చేసి వెళు తుందని భక్తులు నమ్ముతారు. చింత గట్టు శ్రీ గరుడ ఆంజనేయస్వామి ఆలయం ఒక స్వయంభూ క్షేత్రంగా ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి స్వామివారు స్వయంభువుగా (తానంతట తానుగా వెలిసినట్లు) నమ్ముతారు. దీనిని "శ్రీ స్వయం భూ గరుడ ఆంజనేయ స్వామి దేవాలయం" అని పిలుస్తారు. సాధారణంగా ఆంజనేయ స్వామి విగ్రహాలు ఒంటరిగా ఉంటాయి. ఇక్కడ స్వామివారు గరుడ ఆంజనేయ రూపంలో వెలిశారని భక్తుల నమ్మకం. గరుత్మంతుడు, హనుమంతుడు ఇద్దరూ విష్ణువుకు పరమ భక్తులు కావడం వల్ల ఈ క్షేత్రానికి ప్రాముఖ్యత పెరిగింది.

ఒక చిన్న గుట్టపై, ప్రకృతి ఒడిలో ప్రశాంతమైన వాతావరణంలో ఉంది. దీనిని స్థానికంగా "చింత గట్టు" అని పిలుస్తారు. ఈ ఆలయం ఏలినాటి శని దోషాలు, సంతాన లేమి సమస్యల నివారణకు ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్రంలోని స్వామివారిని దర్శించుకుంటే గ్రహ దోషాలు, సర్ప దోష నివారణ, సంతాన దోష నివారణ, మనశ్శాంతి కలుగుతాయని కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ విశ్వాసం. మంగళవారాలు శనివారాలలో ఇక్కడ విశేష పూజలు జరుగుతాయి. ఈ ఆలయం సిద్ధిపేట నుండి సుమారు 15 కి.మీ దూరంలో ఉంటుంది. హనుమాన్ దీక్షల సమయంలో ఈ ఆలయం రోజంతా సందడిగా ఉంటుంది.

-భక్తుడి సంకల్పం..దాతల సహకారం.. మారిన ఆలయ రూపురేఖలు

వందల సంవత్సరాల కిందట మూడు గ్రామాల సరిహద్దులో చింత గుట్ట పైన వెలసిన శ్రీ గరుడాంజనేయ దేవాలయం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన బెజుగం రవీంద్ర ప్రసాద్ సంకల్పంతో దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతున్నాయి. వ్యాపార రీత్యా హైదరాబాద్ లో ఉంటున్న బెజుగం రవీంద్రప్రసాద్ భార్య ప్రసవ సమయంలో అతని తల్లి భాగ్యమ్మ కోడలు సుఖ ప్రసవం జరగాలని ఆంజనేయస్వామికి ముడుపు కట్టింది. ముడుపు కట్టిన సంవత్సరాల తర్వాత బెజగామ నర్మదా రవీంద్ర ప్రసాద్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయ పరిస్థితులను గమనించి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. రవీంద్ర ప్రసాద్ తన స్నేహితులు, పరిచయస్తులు, పలువురు దాతల సహకారంతో ఆలయాన్ని పునర్నిర్మించారు. ఆలయానికి అర్చకులను ఏర్పాటు చేసి నిత్యపూజలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఆలయంలో నవగ్రహాలను ప్రతిష్ఠించారు. అర్చకులకు అవసరమైన ఇళ్లను నిర్మించారు. నీటి కొరతను తీర్చేందుకు మూడు బోర్లను వేయించారు. ఇందుకోసం సుమారు రూ.1.5 కోట్లురూపాయలు వెచ్చించి ఆలయ రూపు రేఖలను మార్చేశాడు. దీంతో ఈ ఆలయం ఇప్పుడు తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన హనుమాన్ ఆలయంగా గుర్తింపు పొందింది.

-రాష్ట్రంలోనే ఎత్తయిన ఆంజనేయ విగ్రహం

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎత్తులో 74 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని శ్రీ గరుడ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేశారు. అభయ ముద్రలో భక్తులకు అభయమిస్తున్నట్లుగా ఉండే ఈ విగ్రహం ముందు 10 అడుగుల ఎత్తుగల గరుత్మంతుని విగ్రహాన్ని భక్తులకు స్వాగతం చేస్తున్నట్లుగా ఏర్పాటు చేశారు. గత సంవత్సరం ఈ విగ్రహాలు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచంలో అరుదైన ఏకశిలా గరుడ ఆంజనేయ స్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయానికి రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై తమ మొక్కులు తీర్చుకుంటారు. ప్రతి ఏటా 41 రోజులు ఉచిత అన్నప్రసాద వితరణ దాతల సహకారంతో ప్రతి ఏటా హనుమాన్ మాల దీక్ష సమయంలో 41 రోజులపాటు అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ ఆలయంలో 500 మంది హనుమాన్ మాలధారణ స్వాములు ఇక్కడ ప్రత్యేక పూజలు చేసి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరిస్తారు. జిల్లాలోని వివిధ గ్రామాలతో పాటు వివిధ జిల్లాల నుండి హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు దాదాపుగా పదివేల మంది పైచిలుకు హనుమాన్ దీక్ష స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త బెజుగం నర్మద-రవీంద్ర ప్రసాద్ తెలిపారు.

-ప్రారంభమైన గరుడాంజనేయ వార్షికోత్సవ వేడుకలు

చింతగుట్ట శ్రీ గరుడా ఆంజనేయ స్వామి ఆలయంలో 74 అడుగుల ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ వార్షికోత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని ఆలయ ధర్మకర్త బెజుగం నర్మద, రవీంద్ర ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఉదయం 7.30 నిమిషాలకు గణపతి పూజతో వార్సికోత్సవాలు మొదలయ్యాయి. అనంతరం పుణ్యాహవాచనం, నాంది ముఖం, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, వాస్తు, క్షేత్ర పాలక సర్వతో భద్ర మండల ఈశాన్య నవగ్రహ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. 11వ తేదీ ఉదయం 7.30 గంటలకు గణపతి పూజ, పంచవాక్యా పుణ్యాహవాచనం, మండప స్థిత, ఆహ్వాహిత దేవత పూజనం, మన్యసూక్త, నవగ్రహ, స్థాపిత, మండల హోమాలు నిర్వహిస్తారు.అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది. 12వ తేదీ ఉదయం 7.30 గంటలకు గణపతి పూజ, పంచవాక్య పుణ్యాహవాచనం, అష్టాదశ కలశ అభిషేకము, ఆలంకరణ, బలిదానం, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటల నుండి ఒంటె, గుర్రాల రథముపై స్వామి వారి శోభాయాత్ర దేవాలయం నుంచి భాషా గూడెం, తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి, బందారం గ్రామాల ద్వారా దేవాలయం వరకు నిర్వహిస్తారు. శోభాయాత్ర వెంట హనుమాన్ భక్తుల ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తారు. 12 వ తేదీన ప్రత్యేకంగా హనుమాన్ దీక్షలు తీసుకున్న భక్తుల మాల విరమణ ప్రత్యేక పూజలు నిర్వహించి మాల విరమణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# ఆల్మస్పూర్‌లో వివాహ వేడుకకు హాజరైన తోట ఆగన్న

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 10, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం ఆల్మస్పూర్ గ్రామానికి చెందిన నేరెళ్ళ ఎల్లయ్య కూతురు వివాహ వేడుకకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటీసి చీటి లక్ష్మణ్‌రావు, సర్పంచులు అందే సుభాష్, ఎనుగందుల నర్సింలు, బాలరాజ్ నర్సాగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుళ్ళపల్లి నర్సింహారెడ్డి, నిమ్మల బాబు, ఉపసర్పంచ్ విషాక్ తదితరులు పాల్గొన్నారు.



## ముధోల్ మండల వీవోఏల కమిటీ ఎన్నిక



ముధోల్: 10మే(తెలంగాణ పత్రిక)

జిల్లా వీవోఏల కమిటీ ఆదేశాల మేరకు ముధోల్ మండల వీవోఏల కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ పశుపతినాథ్ ఆలయ ఆవరణలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వినీత్, కార్యదర్శి గా ఎర్రం ముత్తవ్వ, అధ్యక్షులుగా బండారి దేవేందర్, కోశాధికారిగా సాయినాథ్, సహ కార్యదర్శి గా సునంద తోపాటు 20 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ.... వివోఏల కమిటీ అభివృద్ధికి నిరంతరంగా కృషి చేసేందుకు ముందు ఉంటామని పేర్కొన్నారు.

## నీటి వాగులో పడి యువకుడు మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 10 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామంలో బహిర్భుమికి వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం నాడు శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సంగారెడ్డి జిల్లా ఆర్సీపురం మండలం ఎదునాగులపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి హనుమంతు కుటుంబ సభ్యులతో కలిసి శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామంలో బంధువుల గృహప్రవేశానికి గత శుక్రవారం నాడు వచ్చారు. శనివారం నాడు హనుమంతు కుమారుడు శ్రీ చరణ్ బహిర్భూమికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం నాడు గుర్తుతెలియని మృతదేహం నానజీపూర్ వాగులో గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి చూడగా తప్పిపోయిన శ్రీ చరణ్ గా గుర్తించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. శ్రీ చరణ్ ప్రమాదవశాత్తు చనిపోయాడా ,ఆత్మ హత్యకు పాల్పడ్డాడా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుని ప్రారంభించారు.

## జనం దృష్టి మళ్లించడానికే రైతుల పేరుతో రాజకీయం

-బీఆర్ఎస్ నేతలవి అసత్య ప్రచారాలు
-దేవులపల్లి యాదగిరి, పీసీసీ కార్యదర్శి



నంగునూరు, మే 10(తెలంగాణ పత్రిక):

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవకతవకల నుంచి జనం దృష్టిని మళ్లించేందుకు బీఆర్ఎస్ నాయకులు రైతుల పేరుతో రాజకీయానికి తెర లేపారని పీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి విమర్శించారు. ఆదివారం సిద్ధన్నపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న బాధలకు అప్పటి బీఆర్ఎస్ కారణం అని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో వారి కార్యకర్తలకు దోచి పెట్టడం కోసం ధాన్యం కొనుగోళ్లలో తాలు, తరుగు పేరిట అడ్డగోలుగా క్వింటాళ్ల కొద్దీ కోతలు పెట్టారని విమర్శించారు. విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి అధికారం కోల్పోయాక సన్నాయి నొక్కులు నొక్కుతూ బీఆర్ఎస్ నేతలు రాజకీయ పబ్బం గడుపుతున్నారని చెప్పారు. మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పైనా, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పైనా రోజు బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడి, నాణ్యత లోపంతో ప్రాజెక్టును నిర్మించడానికి కారణమైన బీఆర్ఎస్ నాయకులు మళ్లీ పాత పాటే పాడడం శోచనీయం అన్నారు. బీ ఆర్ ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మాని ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వానికి అర్థవంతమైన సలహాలు,సూచనలు అందివ్వాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేటలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

-ఆరుగురు పట్టివేత.. నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం
-జూదం, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవు :
-మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 10 (తెలంగాణ పత్రిక):



కుల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో రంగంపేట గ్రామ శివారులోని అవుసుల కుంట సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై స్థానిక పోలీసులు మరియు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు.పట్టుబడిన వారు కొమ్ముల రాజాగౌడ్, ఉరేడి సత్యం, అరట్ల సురేష్, నిమ్మనగారి చంద్రారెడ్డి, ఎం.డి. చాంద్ పాషా, అరిగె నర్సింలుగా గుర్తించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.వారి వద్ద నుంచి రూ.4,050 నగదు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు.జిల్లాలో జూదం, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## శంషాబాద్ పరిధిలో వృద్ధుడి అదృశ్యం

-రాజేంద్రనగర్ ప్రతినిధి మే 10 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని తొండుపల్లి గ్రామంలో మతిస్థిమితం సరిగా లేని వృద్ధుడు అదృష్టమైన సంఘటన ఆదివారం నాడు చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింత కింది జంగయ్య అతని కుమారుడు మల్లయ్య తొండు పల్లిలో నివాసం ఉంటున్నారు. మల్లయ్య ఏర్పోర్టులో విధులు నిర్వహించడానికి శనివారం నాడు ఉదయం వెళ్ళాడు. తన తండ్రి జంగయ్య ఇంటివద్ద లేడని పక్కింటి వారు సమాచారం ఇవ్వగానే తన కుమారుడు మల్లయ్య చుట్టుపక్క ప్రాంతాలలో వెతికిన ఇటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. తప్పిపోయిన జంగయ్య వైట్ కలర్ ఫుల్ బనియన్ బ్లూ కలర్ లుంగీ ధరించినాడని తెలిపారు.

## బీసీలకు ఉద్యోగ ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి: పొలాస నరేందర్


సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 10, తెలంగాణ పత్రిక



బీసీలకు ఉద్యోగాల్లో జనాభా దామాషా ప్రకారం ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ డిమాండ్ చేశారు. ఉద్యోగం పొందడానికే రిజర్వేషన్లను పరిమితం చేయడం సామాజిక అన్యాయమని, ప్రమోషన్లు లేకుండా రిజర్వేషన్లకు అర్థం లేదన్నారు.ప్రస్తుతం అమల్లో ఉన్న ఆర్టికల్ 16(4ఏ) ప్రకారం బీసీలకు కూడా ఉద్యోగ ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తించేలా పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. 1993లో సుప్రీంకోర్టు తీర్పు ద్వారా బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు, ప్రమోషన్లు అమలు చేయాలని సూచించినప్పటికీ, ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. ప్రమోషన్ల ద్వారా జీతం, హోదా, నిర్ణయాధికారం పెరుగుతాయని, బీసీలు విధానాలను ప్రభావితం చేసే స్థాయికి చేరుతారని తెలిపారు. రాజ్యాంగం ప్రవచించిన సమానత్వం సాధ్యం కావాలంటే బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని నరేందర్ పేర్కొన్నారు. అలాగే బీసీ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి, అవసరమైతే కోర్టుల ద్వారా న్యాయపోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

## రేకుల షెడ్డు నిర్మాణ దాతకు సన్మానం

నిజాంపేట,మే10తెలంగాణ పత్రిక



మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీరేణుకఎల్లమ్మ ఆలయానికి ఇరువైపులా సుమారు రూ.3లక్షలతో రేకుల షెడ్డు వేయించిన దాత ఎదుగని చంద్రమౌళి,చిన్న కుమారుడు ఎదుగని మహేష్ సుమ,లను గౌడ సంఘ కులస్తులు శాలువాతో దంపతులను సన్మానించడం జరిగింది.అడగగానే ఎల్లమ్మ ఆలయానికి రేకుల షెడ్డు నిర్మాణానికి కృషిచేసిన మహేష్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ఆఎల్లమ్మతల్లి అనుగ్రహం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి లక్ష్మిఅంజాగౌడ్,గౌడ కులస్తులు బజారు స్వామిగౌడ్, కిషన్ గౌడ్,జీడి మల్లేశంగౌడ్,తీగల రాజేందర్ గౌడ్, రంజిత్ గౌడ్,వెంకట్ గౌడ్,జీడి చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి





-పాపన్నపేటలో కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
-రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే

పాపన్నపేట ప్రతినిధి మే 10:(తెలంగాణ పత్రిక)

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు.ఆదివారం సాయంత్రం పాపన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు.కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని స్థానిక నాయకులు, రైతులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి పలువురు రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడారు.రైతులకు ఇబ్బందులు లేకుండా మిల్లుకు వచ్చిన వెంటనే ధాన్యాన్ని ఖాళీ చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లర్లకు సూచించారు. రైతులు అధైర్య పడవద్దని పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు.అధికారులు ఎప్పటికపుడు కొనుగోలు ప్రక్రియను పరిశీలించాలని సూచించారు.ఎమ్మెల్యే వెంట మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, మండల నాయకులు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంతప్ప, శ్రీనివాస్, హీరాలాల్, గౌస్, తదితరులున్నారు.

# నరకం చూపుతున్న ముత్యంపేట రోడ్డు

-సంవత్సరం కాలంగా 10 ఆక్సిడెంట్ లు
-అయినా పూర్తి చేయించ నీ అధికారులు

కామారెడ్డి, మే 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం నుండి ముత్యంపేట బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై మూడు సంవత్సరాలు కావస్తున్నా సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు పనులు పూర్తి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ముత్యంపేట చింతామణి పల్లి గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమకొండ టు ముత్యంపేట మీదిగా కామారెడ్డికి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సదరు కాంట్రాక్టర్ ముత్యంపేట నుండి సిరిసిల్ల రోడ్డు వరకు రోడ్డు పనులు పూర్తిచేసి దోమకొండ నుండి ముత్యంపేట వరకు గల రోడ్డును కంకర వేసి వదిలేశారు. దీనితో వచ్చి పోయే వాహనదారులు దుమ్మురేగడంతో కళ్ళల్లో దుమ్ము పడి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. సంవత్సర కాలంగా 10 12 కార్లు రోడ్డు ప్రమాదానికి గురై రోడ్డు పక్కకు పడిపోయాయి ఫలితంగా గాయాల పాలైన సంఘటనలు విచ్చలవిడిగా ఉన్నాయి. రోడ్డు పనులు నాణ్య ప్రమాణాలతో పూర్తి చేయాలని మండల యువకులు వాహనదారులు ప్రజలు కోరుతున్న ప్రజాప్రతినిధులకు గాని అధికారులకు గాని ఆ రోడ్డు గురించి పట్టించు కోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయము అందరికీ తెలిసిందే ముత్యంపేట మీదుగా కామారెడ్డి వెళ్ళుటకు ఐదు కిలోమీటర్లు దూరం తగ్గుతుంది ఫలితంగా కామారెడ్డి వెళ్లే వాహనదారులు ప్రయాణికులు ముత్యంపేట మీదుగానే కామారెడ్డి వెళ్ళుటకు ఇష్టపడతారు. కాగా రోడ్డు నిర్మాణంలో ఉన్న ఇదే రోడ్డు ద్వారా వెళ్లడానికి వెళ్తున్నారు. కాంట్రాక్టర్ మట్టి పండ్లు కంకర వేసి వదిలేయడంతో వాహనాలు వెళ్లినప్పుడుదుమ్మురేగి ప్రమాదాలకు గురవుతున్నాయి . దోమకొండ బీబీపేట మండలాల కల్పి 18 గ్రామాల ప్రజలు వాహనదారులు ముత్యంపేట మీదుగా కామారెడ్డి వెళ్ళుటకు ఇష్టపడతారు. సర్పంచులు ఎన్నికైన ముత్యంపేట రోడ్డు గురించి వారు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల సర్పంచులు పై గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకొని వాహనదారులకు ఇబ్బందులు కలయకుండా చూడాలని యువకులు ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





-రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను తన వాహనంలో ఆస్పత్రికి తరలించిన విప్
-మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించిన విప్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 10, తెలంగాణ పత్రిక

వేములవాడ పట్టణ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ రూరల్ మండలంలో పర్యటన ముగించుకుని పట్టణానికి తిరిగి వస్తున్న సమయంలో చెక్కపల్లి రోడ్డులోని పెద్దమ్మ చౌరస్తా వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.వేములవాడ పట్టణం భగవంతరావు నగర్‌కు చెందిన ఊరడి భూమయ్య తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు.అటుగా వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రుడిని పరామర్శించారు.. ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలోనే బాధితుడిని ఆస్పత్రికి తరలించారు.అంతేకాకుండా, బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచిస్తూ అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. ప్రమాద సమయంలో విప్ ఆది శ్రీనివాస్ చూపిన మానవత్వం, చొరవపై స్థానికులు ప్రశంసలు కురిపించారు..

# ఐఐహెచ్‌టీలో టెక్స్టైల్ కోర్సులపై అవగాహన సదస్సు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 10, తెలంగాణ పత్రిక



తారకరామా నగర్ చౌరస్తాలో పద్మశాలి జాతీయ సేవాదళం కన్వీనర్ తవటం రాజలింగం ఆధ్వర్యంలో ఐఐహెచ్‌టిఐ టెక్స్టైల్ కోర్సులపై అవగాహన చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ కోఆర్డినేటర్ వేముల మార్కండేయులు మాట్లాడుతూ చేనేత కార్మికుల పిల్లలు, విద్యార్థులు టెక్స్టైల్ కోర్సులు చదవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సులకు అర్హులని, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీలో ఫెయిల్ అయిన వారు కూడా చేరవచ్చని తెలిపారు. 23 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులతో పాటు 25 సంవత్సరాల వయస్సు కలిగిన వారు కూడా ఈ కోర్సుల్లో చేరే అవకాశం ఉందన్నారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ ప్రవేశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. టెక్స్టైల్ రంగం వ్యవసాయం తర్వాత దేశంలో అతిపెద్ద ఉపాధి రంగమని, ఈ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోయిని లక్ష్మణ్, దేవనపల్లి రామకృష్ణ, తవటం రాజలింగం, వేముల తిరుపతి, చేరాల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు ఏకమవ్వాలి: వీరధర్మజ స్వామి




-హిందుత్వం ఉంటేనే దేశం నిలబడుతుంది: ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
-గోపినగర్ లో వైభవంగా హిందూ మహా సమ్మేళనం
-పరిసర కాలనీలు, బస్తీలకు చెందిన 3000 మంది హిందువుల హాజరు
-కాషాయమయమైన బీసీ హాస్టల్ ప్రాంగణం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మే 09(తెలంగాణ పత్రిక)

భారతదేశంలో ప్రత్యేకంగా హిందూ సమ్మేళనాలు చేసుకోవాల్సిన పరిస్థితికి హిందువులు చేరుకోవడం బాధాకరమని వీరధర్మజ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. గోపినగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణంలో హిందూ మహా సమ్మేళనం వైభవంగా జరిగింది. గోపినగర్, బాపూనగర్, నెహ్రూనగర్, ప్రశాంత్ నగర్, ఆదర్శ్ నగర్, డోయన్స్ కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, ఆలిండ్ సొసైటీ లకు చెందిన దాదాపు 3,000 మంది హిందువులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కర్చర్ల ఎల్లేష్, మారబోయిన రవి యాదవ్, బిఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతకింది రవీందర్ గౌడ్, ఆస్ట్రేలియాలో ఎంపీగా పోటీ చేసిన ప్రముఖ బిల్డర్ నిఖిల్ రెడ్డి, సాయి జ్యోతి కన్స్ట్రక్షన్స్ అధినేత రమణమూర్తి, ప్రచార రథం సమకూర్చిన దొంతి సత్యనారాయణ గౌడ్ లను హిందూ సమ్మేళనం కార్యచరణ కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం ముఖ్యఅతిథి, సిద్దిపేట జిల్లా వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి వారు మాట్లాడుతూ కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. కుల ప్రాంత వర్గ వర్ణ రాజకీయాల కారణంగా హిందువుల్లో ఐక్యత దెబ్బతింటున్నదని అన్నారు. సమస్య తన వరకు వస్తే తప్ప హిందువుల్లో చైతన్యం రాని పరిస్థితిలు నెలకొన్నాయని అన్నారు. మనదేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయి, హిందువుల కోసం ప్రత్యేకంగా ఒక పార్టీ అంటూ లేదని, అన్ని పార్టీలు కూడా ప్రత్యేక వర్గాల కోసం మోర్చాలు నడిపిస్తున్నాయని చురకలంటించారు. లవ్ జిహాద్ నుండి మన హిందూ యువతులను రక్షించుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపైనే ఉందని సూచించారు. గోపినగర్ లోని గోవర్ధనగిరి పై శ్రీరాముని భవ్య మందిర నిర్మాణాన్ని చేపట్టాలని, తన వంతు బాధ్యతగా కోటి రూపాయల విరాళాలను సేకరిస్తానని బస్తీ వాసులకు వారు అభయమిచ్చారు. అనంతరం ముఖ్యవక్త, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధిపతి, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ పూర్వ కార్యదర్శి ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. హిందుత్వం ఉంటేనే దేశం నిలబడుతుందని అన్నారు. నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా అఖండ భారత దిశగా అడుగులు వేయాలని, ఓపికతో పోరాడితే ఏదైనా సాధ్యమని అన్నారు. మహిళా వక్త సీనియర్ జర్నలిస్టు, సీత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు దేవికా రెడ్డి మాట్లాడుతూ.. పసిప్రాయం నుంచే పిల్లలకు సద్బుద్ధులు నేర్పాలని, ఆడపిల్లలకు మన హిందూ సాంప్రదాయం ప్రకారం కట్టు బొట్టు ఉండేటట్టు చూడాలన్నారు. పుట్టినరోజు వేడుకల్లో కేక్ కటింగ్ సంప్రదాయాన్ని నిరోధించాలని సూచించారు. సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్య కుసుమ డాన్స్ అకాడమీ గురువు లక్కాకుల సుమలత శిష్య బృందం కూచిపూడి నృత్యంతో.. కేఎల్ఎన్ స్వామి బృందం భగవద్గీత పఠనంతో.. శివ బృందం హనుమాన్ చాలీసా పారాయణంతో సభీకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం కార్యాచరణ కమిటీ గౌరవాధ్యక్షులు గోపీనాథన్ పిళ్లై, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాట నరసింహ గౌడ్, బెజగం కేశవులు, సలహాదారులు పూజల ప్రభాకర్, చింతకింది గోవర్ధన్ గౌడ్, రమణీయమ్మ, రాజేశ్వరమ్మ, ప్రతినిధులు రవీందర్ రెడ్డి, రంగా గౌడ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్, నాగేశ్వరరావు, లచ్చుమొళ్ల పాండు గౌడ్, గోపాల్ యాదవ్, పవన్ గౌడ్, ప్రభాకర్, జగదీష్, అశోక్, సత్యనారాయణ, నరసింహ, రాజు, నిర్మల్ కుమార్, సుధాకర్, జయశంకర్, పంచాక్షరి, మధుకర్, సుమన్, అంబ చారి, అనిల్ వివిధ పార్టీల నాయకులు బస్తివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# నేటి నుండి 17 వరకు విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి ఎంఈఓ

ఓదెల/ తెలంగాణ పత్రిక మే 10

ఈనెల 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంఈఓ వై రమేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పాఠశాల విద్యాశాఖ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాలు ఈనెల 11 నుండి 17 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ విద్యా వారోత్సవాల్లో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు అన్ని పాఠశాలలో విద్యా వారోత్సవాలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు అందరూ పాల్గొనాలని అదేవిధంగా తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు కమ్యూనిటీ సభ్యులు వారు భాగస్వామ్యంతో విద్యా వారోత్సవాలు జరగడం జరుగుతుందని అన్నారు విద్యా వారోత్సవాల కార్యక్రమాల వివరాలు

-ఒకటవ రోజు

పునాది దినోత్సవం మరియు వేసవి శిబిరాలు అన్ని పాఠశాలలో పునాది దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులకు భాగస్వామ్యంతో వేసవి శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పాఠశాలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందని అన్నారు

-రెండో రోజు రెమిడీయల్ క్యాంప్

పదవ తరగతి విద్యార్థుల కోసం రెమిడీయల్ కోచింగ్ క్యాంపుల ప్రారంభోత్సవం జరుగుతుందని చదువుతో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత ఉపాధ్యాయుల బోధన ప్రణాళికను సిద్ధం చేసి అటెండెన్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు

-మూడవరోజు సర్పంచ్లతో వర్క్ షాప్ నియోజకవర్గస్థాయిలో

నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు మరియు స్థానిక ప్రజాప్రతినితో నిర్వహించే చర్చ సమావేశం జరుగుతుందని అందులో పాఠశాల అభివృద్ధికి అడ్మిషన్స్ మౌలిక సదుపాయాల పారిశుధ్యం పై చర్చ జరుగుతుందని అన్నారు అదేవిధంగా గ్రామ కమిటీలను మరియు స్థానిక సంస్థల్లో సమన్వయం చేసుకునే కార్యక్రమం ఉంటుందని

-నాలుగవ రోజు

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం మరియు మెగా పిటిఎం పాఠశాల స్థాయి ఇందులో ప్రధానోపాధ్యాయులు అందరూ కలిసి తప్పనిసరిగా బడిబాట కార్యక్రమంలో పాల్గొనాలని పాఠశాల స్థాయిలో ఉదయం8.30 నుండి మధ్యాహ్నం 2.00 వరకు.

-మెగా తల్లిదండ్రుల సమావేశం పి.టీఎం నిర్వహించాలి.

విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యాలు మరియు పాఠశాల అభివృద్ధిపై తల్లిదండ్రులతో చర్చించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలి. ఉపాధ్యాయుల హాజరు నివేదికను ఎంఆర్సికి సమర్పించాలి.

-5వ రోజు గ్రంథాలయ దినోత్సవం

పఠన పోటీలు, కథలు చెప్పడం, పుస్తక ప్రదర్శన మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించాలి. లైబ్రరీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి.

-6వ రోజు కళలు, క్రాఫ్ట్ మరియు సాంస్కృతిక దినోత్సవం. జిల్లాస్థాయి

డ్రాయింగ్, పెయింటింగ్, క్రాఫ్ట్ వర్క్స్, పాటలు, నృత్యం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే కార్యక్రమం



విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించి, విద్యార్థుల నైపుణ్యాలను ప్రదర్శించాలి.

-7వ రోజు విద్యా విజయోత్సవం జిల్లా స్థాయి కార్యక్రమం.

పదవ తరగతి పరీక్షల్లో 540 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా స్థాయిలో సన్మానిస్తారు. అర్హులైన విద్యార్థుల వివరాలను పాఠశాలలు వెంటనే పంపాలి.

కావున, ప్రధానోపాధ్యాయులందరూ తమ పాఠశాల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని, ఈ కార్యక్రమాలనువిజయవంతం చేయాలని అదేవిధంగా ఫోటోలు, హాజరు మరియు నివేదికలను విస్మరించకుండా ఎంఆర్సి కి సమర్పించాలి. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకొని ఉపాధ్యాయులు పిల్లలహ తల్లిదండ్రులు విద్యార్థులు అందరూ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని మండల విద్యాధికారి వైవి రమేష్ పేర్కొన్నారు.

# ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ సమరయోధులకు ఘన నివాళులు

మందమర్రి,తెలంగాణ పత్రిక మే 10

పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్,ప్రస్తుతం ఎస్ అండ్ పీసీ ఉద్యోగిగా పనిచేస్తున్న రాజేష్ పీవ్ హాల్,రాణి పీవ్ హాల్ దంపతులు ఆదివారం తమ నివాసంలో 1857 సిపాయిల తిరుగుబాటు(ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం)లో ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో1857 తిరుగుబాటు ఒక మరపురాని అధ్యాయమని పేర్కొన్నారు.బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరుల ధైర్యసాహసాలను ప్రతి భారతీయుడు స్మరించు కోవాలని అన్నారు. 1857మే10న మీరట్లో సిపాయిల తిరుగుబాటు ప్రారంభమై దేశవ్యాప్తంగా వ్యాపించిందని తెలిపారు. మంగళ్ పాండే, రాణి లక్ష్మీబాయి, బహదూర్ షాజఫర్, నానాసాహెబ్, తాంతియా తోపే, కున్వర్ సింగ్ వంటి నాయకులు బ్రిటిష్ పాలకులకు ధీటుగా ఎదురొడ్డి నిలిచారని కొనియాడారు.భారతీయుల ఆత్మగౌరవం,స్వేచ్ఛ కోసం జరిగిన ఈపోరాటం బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు ముగింపు పలికిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య భారతదేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని,వారి సేవలను భావితరాలు



ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

# ఎండల తీవ్రత: ఉపాధి కూలీలకు చల్లని ఊరట

-అయ్యవారిపేటలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

వాజేడు, మే 10:(తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని అయ్యవారిపేట పంచాయతీలో శనివారం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం మండలంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, చెరువు కట్ట మరమ్మత్తు పనులు చేస్తున్న కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. వార్డ్ మెంబర్ కీసరి రమా ఆధ్వర్యంలో, భద్రాచలం పోషన్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో సుమారు 80 మంది కూలీలకు మజ్జిగను అందజేశారు. అయ్యవారిపేట సర్పంచ్ బెనినీ, ఉప సర్పంచ్ సర్వేశ్వరరావు క్షేత్రస్థాయికి వెళ్లి కూలీలకు స్వయంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా కూలీలు పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. తలకు వస్త్రం కట్టుకోవాలని, తగినంత నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఎండ తీవ్రత పెరగకముందే పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలని హితవు పలికారు. తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి మజ్జిగ పంపిణీ చేసిన నిర్వాహకులకు కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అబ్బు శీను, ఉపాధి హామీ మేట్లు సుమన్, నవీన్ మరియు కూలీలు పాల్గొన్నారు.

# మోదీ బహిరంగ సభకు భారీగా

## తరలివెళ్లిన బెల్లంపల్లి బీజేపీ నాయకులు



బెల్లంపల్లి,మే10(తెలంగాణ పత్రిక)

తెలంగాణ అభివృద్ధి కోసం సుమారు రూ.9వేల కోట్లతో రైల్వేలు,జాతీయ రహదారులు తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణకు విచ్చేయనున్న సందర్భంగా బెల్లంపల్లి బీజేపీ నాయకులు,కార్యకర్తలు భారీగా బహిరంగ సభకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా న్యాయవాది నల్లుల సంగీత మాట్లాడుతూ. నరేంద్రమోడీ నాయకత్వంలో తెలంగాణకు వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు వస్తున్నాయని పేర్కొన్నారు.రైల్వేలు, జాతీయ రహదారులు,మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వెల్లడించారు. దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం



బెల్లంపల్లి,మే10 (తెలంగాణ పత్రిక)

బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25ఏళ్ల అనంతరం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన గురువులను ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతీమాత చిత్రపటాలకు పూజలు నిర్వహించారు.అనంతరం పూర్వవిద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాల రోజుల జ్ఞాపకాలను,జీవిత అనుభవాలను వేదికపై పంచుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. ఎలాంటి అవరోధాలు ఎదురైనా చదువు విషయంలో వెనకడుగు వేయకూడదని సూచించారు.విద్యే జీవితానికి మూలాధారమని తెలిపారు.తమ శిష్యులు ఉన్నత స్థాయిలో రాణించడం గురువులకు గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు రఘుబాబు,ఉపాధ్యాయులు సరోజలక్ష్మి, శ్రీలత, బేబీ, సారంగపాణి, రాజలింగు, శ్రీధర్ స్వామి, ఆనందాచారి, లతీఫ్, శ్రీనివాస్, కుమార్ తదితరులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగణనలో ఓబీసీ కులగణన చేపట్టాలని బీసీ సంఘాల డిమాండ్



మంచిర్యాల,మే10తెలంగాణ పత్రిక

దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కులగణనను చేర్చాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా బీసీ సంఘాల నాయకులు ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు.జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఆవరణలో నల్ల రిబ్బన్లు ధరించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మాజీ ఎంపీ,ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మంచిర్యాల జిల్లా బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. జనగణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి సమగ్ర కులగణన నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.బీసీల లెక్కలు లేకుండా నిర్వహించే జనగణనకు ప్రయోజనం లేదని నాయకులు పేర్కొన్నారు.దేశంలో బీసీలు ఆర్థిక,సామాజిక,రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో సమగ్ర కులగణన చేపడతామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఆదిశగా చర్యలు తీసుకోకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ సమగ్ర కులగణన చేపట్టాలని,లేనిపక్షంలో భవిష్యత్తులో బీసీ సమాజం ఐక్యంగా పోరాటాలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, జిల్లా నాయకులు జి.లక్ష్మణ్,గోడ శ్రీనివాస్,రాజేశం, నారాయణ,సమ్మయ్య,పర్వతాలు,దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కంపెటి రాజన్నకు ఘన నివాళులు



మందమర్రి,మే10తెలంగాణ పత్రిక

క్రచ్ పోరాట రూపకల్పి ఇటీవల మృతిచెందిన భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ కంపెటి రాజయ్యకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల చిన్నారుల సంరక్షణ కోసం సింగరేణిలో క్రచ్‌లు ఏర్పాటు చేయాలని మొదటిసారిగా పోరాటానికి రూపకల్పన చేసిన నాయకుడు రాజయ్య అని కొనియాడారు.ఆయన పోరాటాల ఫలితంగానే సింగరేణి అన్ని జీఎం కార్యాలయాల్లో క్రచ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కార్మికుల సమస్యలపై నిరంతరం యాజమాన్యంతో పోరాడి పరిష్కారాలు సాధించిన నాయకుడిగా ఆయన నిలిచారని తెలిపారు.ఇటీవల భూపాలపల్లిలో కార్మిక కుటుంబాలతో కలిసి క్వార్టర్ల సమస్యలపై కూడా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించారని గుర్తుచేశారు. త్వరలో భూపాలపల్లిలో రాజయ్య సంస్మరణ సభను భారీగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ మాట్లాడుతూ... అనుభవజ్ఞులైన నాయకుడిని కోల్పోవడం యూనియన్‌కు తీరని లోటని అన్నారు.కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ నిబంధనలను గెజిట్‌లో నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.12వ వేతన ఒప్పందం ఆలస్యం, సింగరేణి ఆర్థిక సమస్యలపై భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో కార్మికులంతా భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడల ప్రవీణ్,దెబ్బటి శ్రీనివాస్, పసునూటి శ్రీకాంత్, జోరుక వెంకటేష్, నాగవల్లి శ్రీధర్, బద్రి ఆదర్శ్, చైతన్యరెడ్డి, సయ్యద్ అమీర్, కలవల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సందర్శించిన ఎమ్మెల్యే పిఎస్ఆర్

మంచిర్యాల,మే10 తెలంగాణ పత్రిక



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 01వ డివిజన్ రాజీవ్‌నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్,రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల హైదరాబాద్‌లో హౌసింగ్ ఎండీ అధికారులతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు.గత ప్రభుత్వం ఇండ్లు నిర్మించినప్పటికీ తాగునీరు,రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.మరో మూడు నెలల్లో లక్కీడ్రా విధానం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ఎవరైనా లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.50 లక్షల సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి





బెల్లంపల్లి,తెలంగాణ పత్రిక మే 10

బెల్లంపల్లి నియోజకవర్గంలోని భీమిని మండల వీగం గ్రామపంచాయతీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (మనరేగా)నిధులతో రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రారంబి ,ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల్లో మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, అలాగే ఆర్థిక కార్యకలాపాలకు కూడా దోహదప డుతాయని అన్నారు. మనరేగా పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతు న్నాయని, అదే సమయంలో శాశ్వత మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా జరుగుతోందని పేర్కొన్నారు. ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా ప్రతి గ్రామపంచాయతీకి బోర్‌వెల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఇంకా అవసరం ఉన్న ప్రాంతాల్లో అదనంగా బోర్‌వెల్స్ తవ్వించి ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్య క్రమంలో చేపట్టి ప్రతిగ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలను విజయవంతంగా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందు ఉండాలి






-మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి,మే10 తెలంగాణ పత్రిక

హిందువులను ఒక తాటిపైకి తెచ్చి సనాతన ధర్మం పరిరక్షణ కోసం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక విలువలను అందించేందుకు హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని శేరిలింగంపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ బీసీ హాస్టల్ ఆవరణలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన హిందూ సమ్మేళనంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,ను శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోను ప్రధానం చేశారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ హిందువులను ఒక తాటిపైకి తెచ్చి సనాతన ధర్మ పరిరక్షణ కోసం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక విలువలను అందించేందుకు హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలి అనే ధ్యేయంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని తెలిపారు. హిందూ ధర్మం పురాణాల నుండి ఉద్భవించిందని, దీనికి సనాతన చరిత్ర ఉందని,కొన్ని దేశాలు హిందూ దేశాలుగా ప్రకటించుకున్నాయని తెలిపారు.హిందూ ధర్మాన్ని సామాజిక ఐక్యతను, సమాజంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని నిజాయితీ గల గొప్ప వ్యవస్థగా అభివర్ణించారు. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరాల ప్రయాణంలో సాధించిన విజయగాథలను స్మరించు కుంటూ ఈ హిందూ సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా కుల మతాలకు అతీతంగా గోపినగర్, నెహ్రూనగర్ తదితర బస్తి వాసులందరికీ ఉపయోగపడే విధంగా అధికారిక సమావేశాలు ఇతర శుభకార్యాలు చేసుకునే విధంగా రూ.2 కోట్ల 50 లక్షలతో అన్ని హంగులతో జిప్లస్ 2 కమ్యూనిటీ హాల్ ను త్వరలో నిర్మాణం పూర్తి చేసి ఈ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధిపతి ఆచార్య కసిరెడ్డివెంకటరెడ్డి, విశ్వబ్రహ్మ పీఠాధిపతులు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం సిద్దిపేట జిల్లా విశ్వబ్రహ్మ శ్రీవీరధర్మజ స్వామి, సీనియర్ జర్నలిస్టు సామాజిక కార్యకర్త దేవికరెడ్డి,మాజీ కౌన్సిలర్ సోమదాస్,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డు మెంబర్ శ్రీకళ,సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ గౌడ్,శ్రీకాంత్ దేవులపల్లి, గోపినగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రమేష్, గోవింద్ చారి, కాట నరసింహగౌడ్, నరసింహ, మహేందర్ సింగ్, సైదులు యాదవ్, నాందేవ్, వెంకటయ్య, వేమన, సాయి, ప్రభాకర్ యాదవ్ తుకారాం, మహిళలు భాగ్యలక్ష్మి, కుమారి, కళ్యాణి, లక్ష్మి, జయమ్మ హిందూ బాంధవులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మదర్స్ డే సందర్భంగా మహిళలను సత్కరించిన





-మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

-ఎంఏ.జలీల్ పాషా

ఉప్పల్,మే10తెలంగాణ పత్రిక

మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.జలీల్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డే వేడుకలు రామంతపూర్ శ్రీనగర్ కాలనీలోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలోని దాదాపు 25మంది మహిళలను ఆహ్వానించి వారిచే కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించి తగిన గౌరవాన్ని ఇచ్చారు.వారికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ వేడుకలకు ఆధునిక రూపం తీసుకురావడంలో అన్నా జార్విస్ కీలక పాత్ర పోషించారని,తన తల్లి సేవలను స్మరించుకుంటూ, ప్రపంచంలోని తల్లులందరి త్యాగాలను గుర్తించాలని ఆమె ఉద్యమించారని గుర్తు చేశారు.ఆమె కృషి ఫలితంగా1914లో అమెరికా ప్రభుత్వం మే నెలరెండో ఆదివారాన్ని అధికారికంగా మాతృ దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి మదర్స్ డే సంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, తల్లిప్రేమకు ప్రతీకగా ప్రతి ఏడాది ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు.ఈ సృష్టిలో తల్లి ప్రేమను వెలకట్టలేనిదని, తల్లులు తమ పిల్లల కోసం జీవితాంతం శ్రమిస్తారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు ఖైరున్నిసా, పద్మ, సత్యమ్మ, స్వరూప,సువర్ణ, ఉపేంద్ర, లక్ష్మి, శాంతమ్మ, అజ్మత్, వెంకటేశ్వర్లు, చెంచులు, మల్లేష్, ఆదయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

కామారెడ్డి,మే10తెలంగాణ పత్రిక

బిక్కనూర్ మండల నూతన మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గౌరీశెట్టి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ గా నక్క మహేష్, ప్రధాన కార్యదర్శిగా గజవాడ నాగరాజు, ముఖ్య సలహాదారునిగా జంగం బాల ప్రకాష్,కోశాధికారిగా దండు అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్ రెడ్డి,శ్యాంసుందర్, పరశురామ్ గౌడ్, శేఖర్ గౌడ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ మండలంలో 9మంది మాత్రమే అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు ఉన్నారని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటామని చెప్పారు. నకిలీ జర్నలిస్టుల పట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు



# బిజినెస్

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు.. నెలకు రూ.30 వేల కోట్ల నష్టం..



తెలంగాణ పత్రిక మే 10

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచేందుకు నెలకు సుమారు రూ.30,000 కోట్ల మేర నష్టాన్ని భరిస్తున్నాయి. ఈ విషయాన్ని తాజాగా విడుదలైన నివేదికలు వెల్లడించాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం వల్ల ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 100 డాలర్లు కూడా దాటేసింది. అయినప్పటికీ దేశీయంగా మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నియంత్రిస్తోంది. అంతర్జాతీయంగా ధరలు పెరిగినా వినియోగ దారుల పై వెంటనే భారం పడకుండా ప్రభుత్వ ఆయిల్ సంస్థలే అదనపు ఖర్చును భరిస్తున్నాయి. దీంతో ఆయా సంస్థలకు రోజుకు రూ.700 కోట్ల మేర, నెలకు రూ.30 వేల కోట్ల మేర నష్టం వాటిల్లుతోందట. ముడి చమురు సంక్షభం కారణంగా ప్రపంచంలోని పలు దేశాల్లో చమురు ధరలు భారీగా పెరిగాయి . స్పెయిన్‌లో అత్యధికంగా 34 శాతం మేర పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఇక, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్‌లో 30 శాతం, జర్మనీలో 27 శాతం, బ్రిటన్‌లో 22 శాతం మేర చమురు ధరలు పెరిగాయి. మన దేశంలో మాత్రం చమురు ధరలు పెరగకుండా ప్రభుత్వం నియంత్రిస్తోంది. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని పది శాతం మేర తగ్గించింది.

# రిజిస్టర్డ్ అగ్రిమెంట్ లేకున్నా హక్కులుంటాయ్: హోమ్‌బయర్లకు అండగా తెలంగాణ రేరా కీలక తీర్పు



తెలంగాణ పత్రిక మే 10

హైదరాబాద్‌లో ఆలస్యమవుతున్న ఓ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ రేరా సంచలన తీర్పు వెలువరించింది. రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ లేనంత మాత్రాన హోమ్‌బయర్లు తమ హక్కులను కోల్పోరని స్పష్టం చేసింది. గణనీయంగా డబ్బు చెల్లించి, ఫ్లాట్లను కేటాయించుకున్న వారు 'అలాటీ'లుగానే పరిగణించబడతారని, వారి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత డెవలపర్‌పై ఉందని తేల్చిచెప్పింది. హైదరాబాద్ కొంపల్లిలో ఓ సంస్థ నిర్మిస్తున్న ప్రాజెక్టులో ఫ్లాట్లు కొనుగోలు చేసిన పలువురు బాధితులు రేరాను ఆశ్రయించారు. 2020-22 మధ్య ఫ్లాట్లు బుక్ చేసుకున్నామని, రెండు, మూడేళ్లలో ఇస్తామన్న డెవలపర్ ఐదేళ్లు గడిచినా నిర్మాణం పూర్తి చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్మాణం నెమ్మదిగా సాగుతోందని, డబ్బు వాపసు అడిగినా ఇవ్వడం లేదని వాపోయారు. ఈ ఫిర్యాదులపై విచారణ సందర్భంగా డెవలపర్ తన వాదన వినిపించారు. కొందరు కొనుగోలుదారులతో అధికారికంగా సేల్ అగ్రిమెంట్లు లేనందున వారు అలాటీలు (ఫ్లాట్ అలాట్ మెంట్ పొందినవారు) కాదని పేర్కొన్నారు. మరికొన్ని ఒప్పందాలు అసంపూర్తిగా ఉన్నాయని, ఇంకొందరు పెట్టుబడిదారులు మాత్రమేనని, ఇది సివిల్ వివాదం కిందకు వస్తుందని వాదించారు. డెవలపర్ వాదనలను తెలంగాణ రేరా తోసిపుచ్చింది. రేరా చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం, డబ్బు చెల్లించిన రసీదులు, అలాట్‌మెంట్ పత్రాలు ఉన్నందున వారంతా అలాటీలేనని స్పష్టం చేసింది. రిజిస్టర్డ్ ఒప్పందం లేకపోవడం హక్కులను నిరాకరించడానికి కారణం కాదని తేల్చిచెప్పింది. వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసి, 30 రోజుల్లో దశలవారీగా నిర్మాణ షెడ్యూల్‌ను కొనుగోలుదారులకు అందించాలని ఆదేశించింది. అనుమతులు లేకుండా నిర్మించిన ఫ్లోర్లలోని వారికి 30 రోజుల్లోగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా ప్రత్యామ్నాయ ఫ్లాట్లు కేటాయించాలని, లేనిపక్షంలో పూర్తి డబ్బు వాపసు చేయాలని తీర్పులో పేర్కొంది. బుకింగ్ సమయంలో ఇచ్చిన 36 నెలల గడువుకు చట్టబద్ధమైన ప్రాధాన్యత ఉంటుందని రేరా నొక్కిచెప్పింది. ఈ తీర్పు, నమోదు కాని ఒప్పందాలను సాకుగా చూపి తప్పించుకోవాలనుకునే డెవలపర్లకు చెక్ పెడుతూ, హోమ్‌బయర్ల హక్కులకు మరింత బలాన్ని చేకూర్చింది.

# ఎస్‌బీఐ లాభం రూ.19,684 కోట్లు

తెలంగాణ పత్రిక మే 10

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికాని (క్యూ4)కి స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.19,684 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంకు ఆర్జించిన రూ.18,643 కోట్ల కన్నా ఇది 6 శాతం ఎక్కువ. మార్చి త్రైమాసికంలో బ్యాంకు మొత్తం ఆదాయం రూ.1,43,876 కోట్ల నుంచి రూ.1,40,412 కోట్లకు తగ్గింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంకు రూ.1,23,098 కోట్ల వడ్డీ ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆర్జించిన వడ్డీ ఆదాయం రూ.1,19,666 కోట్లుగా ఉంది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 1.82 శాతం నుంచి 1.49 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు కూడా 0.47 శాతం నుంచి 0.39 శాతానికి చేరాయి. ఇక కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన క్యూ4లో ఎస్‌బీఐ నికర లాభం రూ.19,600.46 కోట్ల నుంచి రూ.19,648.87 కోట్లకు పెరిగింది. మొత్తం ఆదాయం రూ.1,79,562 కోట్ల నుంచి రూ.1,81,079 కోట్లకు పెరిగింది. కాగా మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 13 శాతం వృద్ధితో రూ.80,032 కోట్ల స్టాండ్‌ఎలోన్ నికర లాభాన్ని బ్యాంకు ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో లాభం రూ.70,901 కోట్లుగా ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.17.35 డివిడెండ్‌ను బ్యాంకు బోర్డు ప్రకటించింది.

# కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు వస్తే ఆపడం చాలా కష్టం: రవిచంద్రన్ అశ్విన్




తెలంగాణ పత్రిక మే 10

ఐపీఎల్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. లీగ్ దశలో మరో 19 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. కాగా ఇప్పటి వరకు ఒక్క టీమ్ కూడా ప్లే ఆఫ్స్‌కు చేరుకోలేదు. ప్లే ఆఫ్స్ బెర్తుల కోసం జట్లు గట్టిపోటీనిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించే జట్ల గురించి టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడాడు. ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లే ఆఫ్స్ రేసులోకి రావడం కష్టమేనని అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకునేలా కనిపించడం లేదు. కేకేఆర్ కూడా ఈ రేసులో వెనుకబడిపోతుందని అనుకుంటున్నాను. ఒకవేళ కోల్‌కతా అర్హత సాధిస్తే ఆ జట్టును ఆపడం చాలా కష్టం. టోర్నీ ఆరంభంలో వరుస పరాజయాలు చవిచూసిన కేకేఆర్.. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. ఇతర జట్లకు గట్టి పోటినిస్తోంది. ప్లేయర్లు అద్భుత ప్రదర్శనలు చేయడం వల్లే గతంలో కేకేఆర్ మూడు టైటిళ్లను సాధించింది. లీగ్ దశ ముగిసే సరికి సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ టాప్ 2లో నిలుస్తాయని అనుకుంటున్నా. గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్‌లలో ఏవైనా రెండు జట్లు మూడు, నాలుగు స్థానాల్లో ఉంటాయి. చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు రావాలంటే మిగిలిన నాలుగు మ్యాచుల్లో మూడు గెలవాలి. లఖ్‌నవూతో జరగనున్న రెండు మ్యాచుల్లో సీఎస్కే విజయం సాధిస్తే కచ్చితంగా ప్లే ఆఫ్స్ చేరుతుంది' అని అశ్విన్ విశ్లేషించాడు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం ఎస్‌ఆర్‌హెచ్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. పంజాబ్, ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. పదింట్లో నాలుగు గెలిచిన కేకేఆర్ ఏడో స్థానంలో ఉంది. కాగా ఎంఐ, లఖ్‌నవూ ప్లే ఆఫ్స్ ఆశలు దాదాపు గల్లంతు అయినట్లే! ఆ రెండు జట్లు పట్టికలో అట్టడుగు స్థానాల్లో ఉన్నాయి.

# రోహిత్ శర్మ వాచ్‌ను లాక్కోవడానికి ప్రయత్నించిన అభిమాని




తెలంగాణ పత్రిక మే 10

సెలబ్రిటీలు కనిపిస్తే సెల్ఫీ దిగేందుకు అభిమానులు, జనం ఆసక్తి చూపిస్తుంటారు. కొందరు ప్రముఖులు సెల్ఫీలు, షేక్ హ్యాండ్ ఇస్తూ అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో సెలబ్రిటీలకు చేదు అనుభవాలు ఎదురవుతుంటాయి. సెలబ్రిటీల వస్తువులు చోరీకి గురికావడం, హీరోయిన్ పట్ల కొందరు అసభ్యంగా ప్రవర్తించడం వంటి ఘటనలు జరిగాయి. తాజాగా టీమిండియా దిగ్గజం, ముంబై ఇండియన్స్ స్టార్ రోహిత్ శర్మకు కూడా చేదు అనుభవం ఎదురైంది. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.. రోహిత్ శర్మ తన కారులో కూర్చుని అభిమానులకు అభివాదం చేస్తున్నాడు. కొందరు రోహిత్ నుంచి షేక్ హ్యాండ్ తీసుకోగా మరికొందరు ఫొటో దిగారు. ఈ క్రమంలోనే ఇద్దరు అభిమానులు కారులో నుంచి అభివాదం చేస్తున్న రోహిత్ శర్మ చేతి గడియారాన్ని లాక్కోవడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన రోహిత్ తన చేయిని లోపలికి లాక్కొని వారిని మందలిస్తూ అద్దాలు మూసివేశాడు. ఈ ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందనే దానిపై స్పష్టత లేదు. దీనికి సంబంధించిన వీడియో మాత్రం నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. హిట్‌మ్యాన్ ధరించిన ఆ చేతి గడియారం 'రోలెక్స్ జిరాఫ్' బ్రాండ్‌దని, దాని విలువ దాదాపు రూ.3.25 కోట్లు ఉంటుందని నెటిజన్లు అంటున్నారు. ఇక, రోహిత్ శర్మ క్రికెట్ విషయానికి వస్తే.. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరఫున తన అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తున్నాడు. లఖ్‌నవూతో జరిగిన గత మ్యాచ్‌లో ఈ ముంబై బ్యాటర్ 44 బంతుల్లో 84 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. జట్టులో స్టార్ ఆటగాళ్లకు కొదవ లేకున్నా ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ మెరుగైన ప్రదర్శన చేయట్లేదు. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడి మూడింట మాత్రమే విజయం సాధించింది. మే 10న రాయ్‌పూర్ వేదికగా బెంగళూరుతో ముంబై తలపడనుంది.

# స్పోర్ట్స్

## ఫస్ట్ బాల్‌కే సిక్స్.. 'సిక్సర్ల' సెంచరీతో వైభవ్ సూర్యవంశీ ప్రపంచ రికార్డు



తెలంగాణ పత్రిక మే 10

వైభవ్ సూర్యవంశీ రికార్డులను తిరగరాస్తున్నాడు. ఇప్పటికే ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ఆటగాడిగా నిలిచాడు. 40 లోపు బంతుల్లోనే రెండు ఐపీఎల్ సెంచరీలు (ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌పై 35 బంతుల్లో, ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 36 బంతుల్లో) సాధించిన ఏకైక బ్యాటర్ కూడా. శనివారం, సూర్యవంశీ మరో ప్రపంచ రికార్డును నమోదు చేశాడు. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో తొలి బంతికే సిక్సర్ కొట్టి, టీ20లలో అత్యంత వేగంగా 100 సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు బద్దలు కొట్టాడు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కేవలం 514 బంతుల్లోనే సిక్సర్ల 'సెంచరీ' మైలురాయిని చేరుకున్నాడు. ఈ మైలురాయిని చేరుకున్న అత్యంత పిన్న వయస్కుడైన ఆటగాడు కూడా ఇతనే కావడం గమనార్హం. నిన్న గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్యవంశీ 16 బంతుల్లో 36 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. అతని మూడు సిక్సర్లూ పవర్‌ప్లేలోనే వచ్చాయి. ఒక ఐపీఎల్ సీజన్‌లో పవర్‌ప్లేలో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు కూడా ఇప్పుడు సూర్యవంశీ పేరిట నమోదైంది.

# బీసీ గొంతుకకు పోలీస్ బందీ

-బీసీ హక్కులపై బందోబస్తు రాజకీయాలు..
-బీసీల స్వరం అణచివేతనా.?..

హైదరాబాద్, మే 10 (తెలంగాణ పత్రిక):




బీసీల హక్కుల కోసం ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ మండిపడ్డారు. బీసీల సమస్యలు పరిష్కరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహిరంగ లేఖ రాస్తే పోలీసులతో అడ్డుకోవడం, స్టేషన్‌కు తరలించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్న నరేంద్ర మోదీ దృష్టికి బీసీల సమస్యలను తీసుకెళ్లేందుకు పది ప్రధాన డిమాండ్లతో లేఖ అందజేసినట్లు తెలిపారు. బీసీలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీలకు చట్టసభల్లో యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని, తెలంగాణలో బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులగణన చేపట్టాలని, కేంద్రం, రాష్ట్రాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. కేంద్రంలో ప్రత్యేక బీసీ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై పునఃసమీక్ష చేయాలని పేర్కొన్నారు. రోహిణి కమిషన్ అమలు, పదోన్నతుల్లో రిజర్వేషన్లు, క్రిమిలేయర్ రద్దు, ఉన్నత న్యాయస్థానాల్లో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని బేరి రామచంద్ర యాదవ్ హెచ్చరించారు.

## బేగంపేట్‌లో కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభం

-సేవే నాయకుడి అసలైన గుర్తింపు..బండి రమేష్..


బేగంపేట్, తెలంగాణ పత్రిక మే10



ప్రజల్లో నిరంతరం ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడికే గౌరవం, గుర్తింపు లభిస్తాయని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బేగంపేట్ డివిజన్ అధ్యక్షుడు రమేష్ ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆదివారం బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. బండి రమేష్ జన్మదినం సందర్భంగా నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వ హక్కులు అందేలా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహోన్నత దార్శనికుడని కొనియాడారు. దళిత రత్న అవార్డు గ్రహీతలను అభినందించారు. పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న నాయకుల సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, శ్రీనివాసరెడ్డి, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, కరుణాకర్, సురేష్, పర్వేజ్, అలీ భాయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రద్దుకు బ్రేక్.. ప్రవేశాలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, మే 10 (తెలంగాణ పత్రిక):



తెలంగాణలో ఇంటర్మీడియట్ వ్యవస్థ రద్దు ప్రతిపాదనకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ విద్యా సంవత్సరంలో యథావిధిగా ఇంటర్ ప్రవేశాలు కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రవేశాల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసి 11, 12 తరగతులుగా అమలు చేయాలన్న ఆలోచనపై ప్రభుత్వం ఇటీవల చర్చలు జరిపింది. అయితే సాంకేతిక సమస్యలు, ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉండడంతో ఈ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం. ప్రవేశాల నిలిపివేతపై వెలువడిన ప్రకటనతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొనడంతో ప్రభుత్వం వెంటనే స్పందించింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇంటర్ ప్రవేశాలు కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. పదో తరగతి తర్వాత చదువు మానేసే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని విద్యా విభాగం గుర్తించింది. ఇంటర్మీడియట్ వ్యవస్థ వేరుగా ఉండటమే దీనికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో 11, 12 తరగతులు పాఠశాల విద్యలోనే కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో కూడా అదే విధానం అమలు చేసే అంశంపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ అంశంపై ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం..

# సర్పంచ్‌పై నమోదు చేసిన కేసును ఖండిస్తున్నాం

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 10 (తెలంగాణ పత్రిక):

రామాయంపేట మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గారిపై నమోదు చేసిన కేసు పూర్తిగా రాజకీయ కక్షసాధింపుతో చేసినదేనని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. గ్రామంలో నెలకొన్న చిన్న వివాదాన్ని పరిష్కరించేందుకు "మాట్లాడుదాం సమస్యను సర్దుబాటు చేసుకుందాం" అని పిలిచి, ముందుగా పన్నిన కుట్ర ప్రకారం సర్పంచ్‌ను కేసులో ఇరికించారని ఆరోపించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధిని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి తప్పుడు కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే సర్పంచ్‌పై కేసు నమోదు చేయడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, అసత్య ప్రచారాలు చేస్తూ సర్పంచ్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు, నిరాధార పోస్టులు వైరల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్ష్యతో ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు, వివాదాలు పెరగకుండా చర్చల ద్వారా పరిష్కారం చూపేందుకు వెళ్లిన సర్పంచ్‌ను ఉద్దేశపూర్వకంగా ఇరికించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికి తీయాలని డిమాండ్ చేశారు. అలాగే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా అమాయకులను కేసుల్లో ఇరికించే చర్యలను అరికట్టాలని, సర్పంచ్‌పై నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జగిత్యాల జిల్లాలో ఆర్పీల అడ్డగోలు దోపిడి

ఆర్పీలు మహిళా మండల్ లోన్ ఇప్పిస్తూ లక్షకు 1000 నుండి 1500 కమిషన్?
రెండు లక్షలు లోన్ ఇప్పిస్తే 2000కు పైమాటే కమిషన్?
ఇదేంటి అని అడుగుతే మేము తిరుగుతున్నాం కమిషన్ తీసుకుంటాం అంతే?
ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి
ఏమైనా పైనా మా మేడం చూసుకుంటది అనడం?
అందరు 74 మంది ఆర్పీలు తీసుకుంటున్నారు
మేము తీసుకుంటాం?
దీని వెనకాల ఉన్నది ఎవరు?
ఇలా నడిపించేది ఎవరు?
ఎవరికి ఎంత కమిషన్?
తరువాయి భాగం రేపటి సంచికలో తెలంగాణ పత్రిక



## మల్లన్న ఆలయానికి భారీగా భక్తులు ఉదయం నుండే దర్శనానికి బార్లు తీరారు





ఓదెల /తెలంగాణ పత్రిక మే10

నియోజకవర్గంలోనే అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రం ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు ఉదయం నుండి దర్శనానికి బారులు తీరారు.కోరుకున్న వారికి కొంగు బంగారమైన ఓదెల మల్లికార్జున స్వామి దర్శనానికి వివిధ జిల్లాల నుండే కాదు రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు ఆలయంలో స్వామివారి పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు గండ దీపం అభిషేకాలు అర్చనలు నిర్వహించి స్వామివారి మొక్కలు చేర్చుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లు రద్దుకై మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలి










-ఎజె రమేష్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 10

సీఐటీయూ ఆధ్వర్యంలో లేబర్ కోడ్ ల విధి విధానాల పత్రాలు దగ్ధం. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి - మోడీ ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాటం ఆగదని , నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో లేబర్ కోడ్ ల విధివిధానాల ప్రతులను దగ్ధం చేయడం జరిగింది . ఈ నిరసన కార్యక్రమం లో ఏజే రమేష్ మాట్లాడుతూ భారతదేశ కార్మిక వర్గంపై నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి హక్కులను హరించే పద్ధతిలో వ్యవహరిస్తున్న బిజెపి విధానాలను కార్మిక వర్గం పసిగట్టి పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు అయితే పనిగంటలు పెరుగుతాయని, చాలీచాలని జీతాలు సరిపుచ్చుకోవాలని, పారిశ్రామిక సంబంధాల హక్కులను కోల్పోతామని, పరిశ్రమలో పనిచేసే కార్మికులందరూ కట్టు బానిసల్లాగా తయారవుతారని అన్ని విధాలుగా నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కార్మిక వర్గం గొంతెత్తి నినదించి ఫిబ్రవరి 12 తేదీన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న తీరును బట్టి కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని ఇప్పటికైనా మార్చుకోవాలని, లేదంటే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఆగ్రహ జ్వాలకు బలి కావద్దని ఆయన అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించకుండా బలవంతంగా కేంద్రంలో అధికారంలో ఉన్నామని ధీమాతో ఏమీ ఎవరూ చేయలేరని పొగరుబోతు తనంతో పరిపాలన సాగిస్తున్న రాక్షస బిజెపి విధానాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని ఆయన అన్నారు. కార్మిక శ్రమతోని ఉత్పత్తి చేస్తుంటే సంపద సృష్టికర్తలైన శ్రామిక వర్గాన్ని బానిసల్లాగా చేసి శ్రమ దోపిడీ చేయడానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకి అత్యంత విలువైన కార్మిక శ్రమను తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు . బ్రిటిష్ కాలంలో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే అధికారం ఉందని విర్రవీగుతున్న బిజెపి మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నేడు సమ్మె చేస్తున్న కార్మిక వర్గం దేశ ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని కార్మిక కర్షక ,మైత్రితో మోడీ విధానాలపై ప్రజలందరినీ చైతన్యపరిచి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. భారతదేశ శ్రామిక శక్తిని కార్పోరేట్లకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తే బ్రిటిష్ పాలకవర్గానికి పట్టిన గతే బిజెపి ప్రభుత్వానికి పడుతుందని ఆయన అన్నారు . మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మందా నరసింహ రావు, పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, జిల్లా కమిటీ సభ్యులు విక్కి బాలరాజు అంబాలదుర్గమ్మ, నందిపాటి రమేష్, రాజారావు, పప్పుల ప్రమోద్, సురం ఐలయ్య,శారద ,గణేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.